Take notice that the above dispute is filed against you and others for recovery of money, suit claim of **Rs.2,75,687/-** several times notices were issued to you. But you have failed to receive the same the above dispute is posted on **11-08-2023** for your appearance on that day you have to appeare in person at **11.00 AM** Before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-partee.

Sd/ DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL
ARB.No. 174 OF 2023

Between:
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., Warangal Branch ...Disputant
And
Mr.K.RAMESH & Others ...Opponents

To
Opp.No.4, **PANIKALA REVANTH,** S/o.ilaiah, Age: 31 Years, Occ: Builder, Ram Nagar, Hanamkonda. R/o.H.No.2-4-481, Ram Nagar; Hanamkonda, Dist: Hanamkonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money, suit claim of **Rs.6,40,746/-** several times notices were issued to you. But you have failed to receive the same the above dispute is posted on **11-08-2023** for your appearance on that day you have to appeare in person at **11.00 AM** Before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-partee.

Sd/ DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL.



పరిహారం అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రకతి వైపరీత్యాలతో రైతులకు నష్టం వాటిల్లితే గత ఎనిమిది సంవత్సరాలుగా పంట నష్టపరిహారం అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభిత్వాలు పూర్తిగా విపలమైయ్యాయని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆరోపించారు.మండలంలోని రావులపల్లి,మల్లారం గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరద ముంపునకు గురైన వరి, పత్తి పంటలు,ఇండ్లను పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు కేంద్రము పసల్ బీమా,రాష్ట్రం రైతుబంధు పథకాలతో పబ్బం గడుపుతూ రైతులకు గతంలో అంధించే సబ్సిడీలో అందించే విత్తనాలు,ఎరువులు,వ్యవసాయ పనిముట్లు,ఇరిగేషన్ డ్రిప్స్ తదితర సంక్షేమ పథకాలకు ఎగనామం పెట్టిందన్నారు. ఎనిమిదేళ్లుగా రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వడం లేదని,కాంగ్రెస్ హయాంలో ప్రతి సంవత్సరం పంట నష్టపరిహారంతోపాటు రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందించామని గుర్తు చేశారు.రాష్ట్రంలో ఇసుక మాఫియా పెరిగిందని, ఇసుక మాఫియా ఏర్పాటు చేసిన ఇసుక నిల్వలు పొలాల్లో చేరి పొలాలన్ని ఇసుక దిబ్బలుగా మారాయని ఆ దిబ్బలు తొలగించడానికి రైతులకు ఎకరాకు రూ.30 నుంచి రూ.40 వేల ఖర్చువుతుందని ఇందుకు ఎకరాకు ప్రభుత్వం రూ.50వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.వరద ముంపునకు గురైన ఇండ్లలో బియ్యం,పప్పులతోపాటు నిత్యావసర సరుకులు తడిసి ముద్దయ్యాయని వారిని అన్నివిధాలా ఆదుకోవాలన్నారు. అధికారులచే ఎనిమిరెట్ చేసి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య,డిసిసి అధ్యక్షుడు ప్రకాష్ రెడీపీ,కార్యదర్శి రాజిరెడ్డి, జంగిడి శ్రీనివాస్,యూత్ అధ్యక్షుడు క్రాంతి, ఎంపిటిసి ప్రకాష్ రావు,ఏనుగు నాగరాని,సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలి

ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు పిలుపునిచ్చారు.ఆదివారం మండలంలోని రావులపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా ముక్కెనవేన రవి, సదయ్య,ఐలయ్య తోపాటు పలువురు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి సందర్భంగా ఆహ్వానించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న మల్లారం, చిన్నతూండ్ల గ్రామాల్లో పలువురిని పరమార్శించి, అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు . ఎంపిపి మల్హర్ రావు, ఎంపిటిసిలు ప్రకాష్ రావు, ఏనుగు నాగరాని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య,డిసిసి అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, నాయకులు నెరడుగొమ్మ రాజేశ్వర్ రావు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

మండలంలోని రుద్రారం గ్రామంలో బెడ బుడగ జంగాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబుకు ఆదివారం బెడ బుడగ జంగాల కమిటీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు తూర్పటి రజినీకాంత్, మండల అధ్యక్షుడు శేఖర్‌లు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తమకు దళితబంధు, మూడెకరాల భూమి,డబుల్ బెడ్రమ్ ఇల్లు మంజూరు చేయాలని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అనేక సంక్షేమ పథకాలు అందాయన్నారు, కమ్యూనిటి భవనం కోసం తాము స్థలాన్ని కొనుగోలు చేశామని, భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో లింగయ్య,సుధాకర్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక పురోభివద్ధి సాధించాలి

సెర్ఫ్ సీఈవో గౌతం

నవతెలంగాణ-చిట్యాల



మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ బ్యాంకుల ద్వారా రుణాలు పొంది మహిళలు ఆర్థిక పురోభివద్ధి సాధించాలని సెర్ఫ్ సీఈవో గౌతం, డిఆర్డిఓ పురుషోత్తం అన్నారు. ఆదివారం చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మూడు మండలాల సెర్ఫ్ యాక్టివిటీ సిబ్బందితో రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఫ్ పీ సి కి సంబంధించిన డైరెక్టర్ తో మక్కలు కొనుగోలు చేసిన విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో చేయబోయే వ్యాపార ప్రణాళికల గురించి అడిగారు రైతులకు పంటలకు సంబంధించిన ఫర్టిలైజర్స్ షాప్స్ లలో నాణ్యమైన ఎరువులు పురుగుమందులు రైతులకు పంపిణీ పై వివరించారు. ఇది నిరంతర ప్రక్రియ గా బిజినెస్ చేయాలని సూచించారు. మండల సమాఖ్య ద్వారా వ్యవసాయ పరికరాలను రైతులకు పనిముట్లను కిరాయిస్తూ ఆదాయాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సెర్ఫ్ యాక్టివిటీ యాప్ల గురించి సిబ్బంది కి వివరించి యాపుల పనితీరుపై పలు సలహాలు సూచనలు చేశారు. ఈ ఆర్థిక సంఘాలను మండలాలకు కేటాయించిన బ్యాంకు లింకేజీ టార్గెట్ ను పూర్తిస్థాయిలో అయ్యే విధంగా కషి చేయాలన్నారు బ్యాంకు లింకేజీ నేషనలైజేషన్ పైన సిబ్బంది దష్టి సారించి పెండింగ్ సంఘాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. సంఘాలలో ఉండి లోన్ తీసుకొని వ్యాపారం చేస్తూ ఆర్థికంగా ఎదిగిన సంఘాలను అభినందించారు రాబోయే రోజుల్లో ప్రతి మహిళ రుణాలు తీసుకుని ఆర్థిక పురవద్ధి సాధించి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఆసరా పింఛన్ల విధానాన్ని పరిశీలించి పోస్టల్ బయోమెట్రిక్ ద్వారా పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చిట్యాల టేకుమట్ల ఎమ్మెస్ బిల్డింగుల శిథిలావస్థలో ఉన్నాయని పని చేయడంలో సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. మండల సమైక్య వివోఏ సిబ్బంది జీతాల పెంపుపై వినతి పత్రాన్ని సీఈఓ డిఆర్డిఓ కి అందజేశారు. దానిపై స్పందించిన త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్ అన్ని విభాగాల డిపిఎంలు, ఏపీఎంలు, సీసీలు, జెడ్ ఎస్ ,ఎమ్మెస్ ,ఎఫ్ పిసి డైరెక్టర్లు మేనేజర్స్ వివోఏలు, తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాలను పరిశీలించిన సీపీఐ(ఎం) కేంద్ర నాయకులు

నవతెలంగాణ-గణపురం

వరద ప్రభావంతో మొరంచపల్లి గ్రామం కొట్టుకుపోగా పునరాదవాస కేంద్రంలో ఉన్న బాధితులను సీపీఐ(ఎం) సెంట్రల్ కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య మాజీ ఎమ్మెల్సీ చెరుకుపల్లి సీతారాములు. ఆదివారం పరామర్శించి బియ్యం కూరగాయలు వాటర్ బాటిల్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా వర్షాలు పడి గ్రామాన్ని అతులం కుతలం చేసిందని దీంతో తమ వంతుగా వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బందు సాయిలు నాయకులు చెన్నూరి రమేష్ శ్రీకాంత్ కవిత తదితరులు పాల్గొన్నారు

అధైర్య పడద్దు అండగా ఉంటాం : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



ఇటీవల కురిసిన వర్షాలతో నష్టపోయిన రైతులు, ప్రజలు ఎవరూ అధైర్య పడద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి భరోసానిచ్చారు ఆదివారం మండలంలోని అంకుషాపురం, ఇస్సీపేట, బంగ్లాపల్లి, గుడిపహాడ్, వేములపల్లి, ముల్కలపల్లి, కొరికిషాల గ్రామాల్లో అకాల వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను, ఇండ్లలో నీరు చేరిన బాధితులను, దెబ్బతిన్న రోడ్లు, కూలిన ఇండ్లు, తెగిన చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకతి సష్టించిన వరద బీభత్సానికి చాలా ప్రాంతాలలో తీవ్ర నష్టం జరిగి చాలాచోట్ల చాలా మంది నిరాశ్రయుల య్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ప్రజలు ఎవరు అధైర్య పడద్దని వెంటనే తెగిన చెరువుల, రోడ్ల పనులను మరమ్మత్తులు చేయిస్తానని హామీ ఇచ్చారు.ప్రభావిత ప్రాంతాల ప్రజలకు రైతులకు మనో ధైర్యం నింపారు.ప్రస్తుత పరిస్థితులలో తాత్కాలిక మరమ్మతులకి అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు.అధికారులకు ఫోన్ ల ద్వారా జరిగిన నష్టాలను అంచనా వేసి, నివేదికలు తయారు చేయాలని సూచించారు. జిల్లాలో జరిగిన వర్ష ప్రభావ పరిస్థితి, జరిగిన నష్టాలను ముఖ్యమంత్రి దష్టికి తీసుకు వెళ్లి సహాయం అందేలా కషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం వరదలతో దెబ్బ తిన్న బాధితులకు ప్రభుత్వ పరంగా అందిస్తున్న నిత్యావసర సరుకులను అందజేసి మనోధైర్యం నింపారు. ఆయన వెంట ఎంపిపి సుజాత సంజీవరెడ్డి, జడ్పిటిసి సదయ్య,వైస్ ఎంపిపి రాజేశ్వర్ రావు,బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తిరుపతి రావు, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు అన్నారెడ్డి,పిఏసీఎస్ ఛైర్మన్ నరసింగరావు, సర్పంచ్ లు సునీత రమేష్, చంద్రమౌళి, మాధవి శ్యాం సుందర్ రెడ్డి, రజిత యువరాజ్, స్వరూప పర్వతాలు,రాములు,ఏ ఎం సి డైరెక్టర్ వెంకట్రావు, జిల్లా నాయకులు పున్నం చందర్ రావ్, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

2లక్షల నష్టపరిహారం అందించాలి : గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి



ఇటివలే కురిసిన కురిసిన వర్షాలకు వరదలతో పంట పొలాలు దెబ్బతిన్న రైతుకు ఎకరానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 2లక్షల నష్టపరిహారం ఇచ్చి వారిని ఆదుకోవాలని టీపీసీసీ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని అంకుషాపూర్, కొర్కిశాల, బంగ్లాపల్లి గ్రామాలల్లో భారీ వర్షాలకు కొట్టుకుపోయిన పంట పొలాలను, తెగిన చెరువులను, రోడ్లను, వరద నీరు చేరిన కుటుంబాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు బాధితులకు తక్షణ సాయం కింద రూ.50 వేలు, ఇళ్ల కోల్పోయిన వారికి ప్రభుత్వమే ఇళ్ల నిర్మించి ఇవ్వాలన్నారు. భారీ వర్షాలతో గ్రామాలల్లో దెబ్బతిన్న రహదారులను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన వెంటనే మరమ్మత్తులు చేసి,రాకపోకలను పునరుద్ధరించాలన్నారు. చాలా గ్రామాలల్లో చెరువులకు గండ్లు పడటానికి జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. చెరువుల కట్టలు తెగి రైతుల పొలాలల్లో భారీగా ఇసుక మేటలు పెట్టడంతో రైతుల పరిస్థితి దుర్భరంగా ఉందన్నారు.వరదలతో పంట పొలాలు దెబ్బతిన్న ఒక్కో రైతుకు ఎకరానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 2లక్షల నష్టపరిహారం ఇచ్చి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గండ్లు పడ్డ చెరువు కట్టలను తక్షణమే పునర్మించి, రైతాంగానికి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగానిదేనన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, పిఏసీఎస్ మాజీ ఛైర్మన్ పోలునేని లింగారావు,నాయకులు రాజు, రాము,రవిందర్,మహేందర్, ప్రసాద్, రాజేశ్వర్ రావు, ప్రకాష్ రావు,చందర్,తదితరులు పాల్గొన్నారు.

చిల్లర మాటలు మానుకోవాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రతిపక్ష పార్టీలు చిల్లర మాటలు మానుకోవాలని, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు వరంగల్ రూరల్ పరిషత్ జిల్లా చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. ఆదివారం మొరంచ పల్లి గ్రామంలో నిరాశ్రయులైన 295 కుటుంబాలకు జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో గడపగడపకు తిరిగి 4వేల చొప్పున మొత్తం 10 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నిత్యం మోరంచ గ్రామంలో తిరుగుతూ ఎప్పటికప్పుడు పరిస్థితులపై అధికారులను ఆరాతిస్తూ బాధిత కుటుంబాలను ఓదార్చుతూ మనోధైర్యం కల్పిస్తుంటే, విపత్కార సమయంలో సహాయం అందించాల్సిన ప్రతిపక్ష పార్టీలు ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారం చేస్తూ బద్నామ్ చేస్తున్నారని, ప్రతిపక్ష పార్టీల పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతంరెడ్డి, ఎమ్మెల్యే సోదరుడు గండ్ర భూపాల్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్పర్సన కల్లెపు శోభ రఘుపతిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, భూపాలపల్లి ఎంపీపీ లావణ్య సాగర్ రెడ్డి, గణపురం మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహరావు, పిఎసిఎస్ చైర్మన్ పూర్ణ చందర్ రెడ్డి,పట్టణ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, గండ్ర యువసేన నాయకులు శ్రీకాంత్ పటేల్, ప్రధాన కార్యదర్శి మహేందర్,నియోకవర్గ యూత్ నాయకులు ప్రేమ్, ముత్తు, సాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుంది : గండ్ర

నవతెలంగాణ-భూపాలపల్లి



మొరంచ వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యుడు,నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి మండలంలోని మొరంచ వరద బాధితులకు 25 కేజీల బియ్యం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరదలతో సర్వం కోల్పోయిన గ్రామ ప్రజలకు సింగరేణి, జెన్కో సేవ్ నిధులు, విపత్తు నిధులతో అభివద్ధి చేయాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. గ్రామస్తులకు తక్షణ సాయం కింద వెంటనే ఒక్కో కుటుంబానికి రూ.50 వేలు, మతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరదలతో దెబ్బతిన్న పంట పొలాల రైతులకు ఒక్కో ఎకరానికి రూ.2 లక్షల సాయం ప్రకటించి, వెంటనే ఇవ్వాలన్నారు. ఆపత్కాల పరిస్థితులలో బాధితులకు దాతల సహకారం మరువలేనిదన్నారు.గ్రామ ప్రజలకు రాజకీయాలకు అతీతంగా ఆదుకోవాలని కో రారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ విప్పాల రాజేందర్, యూత్ ప్రెసిడెంట్ తోట రంజిత్, రజనీకాంత్, వెంకటస్వామి బుచ్చయ్య ఉన్నారు.

కాల్వపల్లి వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణి

నవతెలంగాణ -తాడ్వాయి



విస్తీర్ణంగా కురిసిన వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న కాలువ పెల్లి వరద బాధితులకు ఆదివారం ఐ టి డి పి ఓ అంకిత్ 80 బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి పంపిణి చేశారు. పిఓ అంకిత్ మాట్లాడుతూ ఏ సంవత్సరం జరగని వర్ష బీభత్సం, ప్రకతి ఇలా జరగడం చాలా విచారకరమని అన్నారు. వరద బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో వసంతరావు, ఎస్ఓ రాజ్‌కుమార్, జేడియం కొండలరావు, పంచాయతీ కార్యదర్శి రవి, కుల పెద్ద మనిషి ఆలం లక్ష్మయ్య, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, ఉప సర్పంచ్, యాలం మురళి, డైరెక్టర్, యాషాడపు మల్లయ్య, మాజీ సర్పంచులు యాలం శంకరయ్య, సిద్దబోయిన శ్రీనివాసు, కుడుముల సారయ్య, కడవెండి సత్యం, కొప్పుల జగన్, కొప్పుల శ్రీనివాస్, సిద్దబోయిన నర్సింగరావు, కుడుముల రాజు, సిద్దబోయిన సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

నవతెలంగాణ- తాడ్వాయి



విస్తారంగా కురిసిన వర్షాలకు జంపన్న వాగు ఉప్పొంగిపోయి మేడారం పరిసరాలు పారిశుద్యంగా మారాయి. కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు డిపిఓ వెంకయ్య మేడారంలోని గత మూడు రోజుల నుండి ముమ్మరంగా పారిశుద్ధ్య పనులను నిర్వహిస్తున్నారు. ట్రాక్టర్లు, జెసిబి డోజర్లు, 50 మంది దినసరి కూలీలతో మేడారం వ్యాప్తంగా చుట్టు పరిసర ప్రాంతాల్లో నిల్వ ఉన్న పారిశుద్యాన్ని తొలగిస్తున్నారు. నీటి ప్రవాహానికి కొట్టుకొచ్చిన చెత్త చెదారాన్ని తొలగించి బ్లీచింగ్ పౌడర్ ను చల్లిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం నిర్మించిన డార్మెటరీ హాళ్లను, రహదారులను గ్రామాలలో ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా చేస్తున్నారు. మంచినీటి బావుల్లో కూడా బ్లీచింగ్ పౌడర్ వేస్తున్నారు. రోడ్లన్నీ ఒండ్రు మట్టితో నిండిపోయి జారుతుండడంతో జెసిపిల సహాయంతో క్లీన్ చేస్తున్నారు. వరద ప్రవాహ వేగానికి కొట్టుకొని వచ్చి, రోడ్లకు అడ్డంగా పడ్డ చెట్లను తొలగిస్తున్నారు. మేడారం దాని పరిసర ప్రాంతాలలో అంటువ్యాధులు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

90 కుటుంబాలకు వంట సరుకులు పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని ముట్లగూడెం పంచాయతీ ప్రాజెక్టు నగర్ టపామంచ గ్రామాల పరిధిలోని 90 కుటుంబాలకు ఆదివారం ములుగు జిల్లా కలెక్టర్ వారం రోజులకు సరిపడా వంట సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ త్రిపాఠి మాట్లాడుతూ ప్రకతి వైపరీత్యాలను ధైర్యంగా ఎదుర్కోవాలని ప్రభుత్వం వండగ ఉంటుందని ధైర్యంగా ఉండాలని సూచించారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని ఒక్కసారిగా పూడ్చలేమని ఒక్కొక్క అంశంగా కోలుకుందామని భరోసా కల్పించారు. ఒక్క కుటుంబానికి వారం రోజులకు సరిపడా 10 కేజీల బియ్యం రెండు కేజీల శనగపప్పు రెండు కేజీల నూనె చింతపండు ఉల్లిగడ్డ అల్లం పేస్ట్ పసుపు కారము టీ పొడి సాల్ట్ ధనియా పొడి తదితర ఇతర వంట సరుకులను అందించడం జరిగిందని అన్నారు. ముంపుకు గురైన ప్రాంతాలలో కొందరు దాతలు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. మానవతా దకృథంతో సంఘటితంగా వరద విపత్తును ఎదుర్కొందామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అల్లం రాజకుమార్, సర్పంచి సనప సమ్మయ్య, ఎంపీపీ సూద శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఆర్ ఐ రాజేందర్, కార్యదర్శి శ్రీ తేజ ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

ఐదు లక్షలరూపాయిలు నష్ట పరిహారం ఇవ్వాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి.రాజ్ కుమార్

గ్రామస్తులకు భోజనాలు ఏర్పాటు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మొరంచపల్లి గ్రామస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని కోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ కోరారు. మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు మోరంచపల్లి గ్రామం పూర్తిగా నీట మునిగడంతో గ్రామస్తులంతా నిరాశ్రయులయ్యారని, భారీగా ఆస్తినష్టం వాటిల్లిందని తెలిపారు.ప్రభుత్వం వెంటనే మొరంచపల్లి గ్రామస్తులకు ఇంటికి 5 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అధికారులు వెంటనే రోడ్డును నిర్మించాలని కోరారు. ప్రభుత్వం మొరంచపల్లి గ్రామాన్ని దత్తత తీసుకోవాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గ్రామస్తులందరికీ భోజనాలు ఏర్పాటు చేశామని తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మార్వో తహసిల్దార్ ఇక్బాల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సోతుకు.ప్రవీణ్,కుడుదుల వెంకటేష్, కొర్మి సుగుణ, క్యాతారాజ్ సతీష్,నేరెళ్ల జోసెఫ్,విజేందర్, వేముల శ్రీకాంత్,రాంచందర్,జడల రాజేశ్వరి, పోతుల పవన్,మధుకర్, పీక రవి,తిరుపతి,శ్రీనివాస్ సాదమహేశ్వరి,గుట్ట సుమలత,గోలి లావణ్య,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

వరదకు కొట్టుకొచ్చిన కంటైనర్

నవతెలంగాణ-మల్హర్ రావు

భారీ వర్షాల నేపథ్యంలో వరద ప్రవాహంతో ఓ కంటైనర్ మండల కేంద్రమైన తాడిచెర్ల మానేరు వైపు కొట్టుకోచ్చింది.గత వారం రోజులపాటుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో వరద ఉధతి వచ్చిన విషయం తెలిసిందే. దీంతో మానేరులో కంటైనర్ కొట్టుకొచ్చి వంతెన కింద పిల్లర్ వద్ద ఆగింది. వరద తగ్గడంతో మానేరు వైపు వెళ్లి గ్రామస్తులు , సందర్శకులు గుర్తించి కొయ్యూర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెళ్లి కంటైనర్ స్వాధీనం చేసుకున్నారు.

మెటలు వేసిన పొలాలను పరిశీలించిన తహసీల్దార్

నవతెలంగాణ-మల్హర్‌రావు

భారీ వర్షాల కారణంగా మండలంలోని వళ్లెంకుంట,కుంభంపల్లి గ్రామాల్లోని పొలాల్లో ఇసుక మెటలు తేలిన పంట పొలాలను మండల తహశీల్దార్ శ్రీనివాస్ తన సిబ్బందితో పరిశీలించారు.ఈ సందర్భంగా వరదల్లో కొట్టుకపోయిన, మెటలు పెట్టిన పొలాలను,విద్యుత్ స్తంభాలను, కరెంట్ మోటర్లను,ట్రాన్స్ పార్మర్లను,పైపు లైన్లను తహశీల్దార్ పరిశీలించారు. నష్టంపై బాధిత రైతులను అడిగి తెలుసుకు న్నారు. సంబంధించిన అధికారులతో సర్వేలు నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని తహశీల్దార్ హామీ ఇచ్చారు.ఆయన వెంట వ్యవసాయ అధికారి మహేష్, సర్పంచ్ రమేష్, కాంగ్రెస్ కార్యదర్శి రాజిరెడ్డి, బాధిత రైతులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల వద్ధికి..ఇంకుడు గుంతలు

సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సామూహిక ఇంకుడు గుంత నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇంటికో ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టాలని,ఏటేటా తగ్గిపోతున్న భూగర్భ జలాల వద్ధికి ఇంకుడు గుంటలే శరణ్యమని అన్నారు. వీటిని నిర్మించి ఇంటిలోని వథా నీటిని వాటిలోకి పంపించడం ద్వారా ఆ ప్రాంతాలలో భూగర్భ జలమట్టం పెంపొందించవచ్చని అన్నారు. బోరు బావుల చుట్టూ పక్కల ఇంకుడు గుంతల నిర్మాణం చేపడుతే,పనిచేయని బోర్లు కూడా ఉపయోగం లోకి వస్తాయని అన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జల వనరుల పెంపు,పరిసరాలు పరిశుభ్రతతో పాటు ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు.

పునరావాస నిర్వాసితులకు అన్నదానం

నవతెలంగాణ-గణపురం

మీరు ఏడ తీసుకుంటుంది మండల కేంద్రంలోని సిఎస్ఐ పాఠశాలలో ఉన్న మొరంచపల్లి వరద బాధితులకు ఆదివారం ఆర్ఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కూతురు రమణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసిల్దార్ సతీష్ కుమార్ ఎస్సై సాంబమూర్తి. హాజరై మాట్లాడారు. వరద బాధితులకు ఆర్ఎంపీల సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పిఎంపి జిల్లా చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ. జిల్లా కోశాధికారి దౌడ్ రమేష్. జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి. మండల ప్రధాన కార్యదర్శి రాములు. రఘుపతి. విద్యాసాగర్. శంకర్. భాస్కర్. అజ్మత్. శివ. ధనంజయ. జన్నయ్య. ప్రభాకర్. సంధ్య. మహేందర్. శ్రీధర్. చందు .నగేష్. సతీష్. రాజేందర్. శ్యామ్. తదితరులు పాల్గొన్నారు

జెడ్పీటీసీ గొర్రె సాగర్ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

వరద ముంపు ప్రాంతాలను సందర్శించి బాధితులని పరామర్శించిన జడ్పిటిసి గొర్రె సాగర్ ఆదివారం మండలంలోని చైన్ పాక గ్రామంలో వర్షానికి వరద ప్రవాహనికి నీటితో మునిగిన ఇండ్లను సందర్శించి వారి పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. వారి ఇండ్లలో నిత్యావసర వస్తువులు పూర్తిగా తడిచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలుపగా చిట్యాల రెవెన్యూ అధికారి ఆర్ఐ రాజు ను తీసుకొని వారీ ఇండ్ల లోకి వెళ్లి పరిశీలించారు. నష్టం జరిగిన పేర్లను అధికారితో నమోదు చేయించారు జరిగిన నష్టాన్ని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వం దష్టికి తీసుకెళ్ళి నష్ట పరిహారం అందేలా ప్రయత్నం చేస్తామని బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. వారి వెంట స్థానిక సర్పంచ్ రెనికుంట్ల స్వరూప సదానందం ఉపసర్పంచ్ రాజేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె శశిధర్ రెడ్డి వార్డు సభ్యులు నాయకులు బండి స్వామీ పొన్నాల లింగమూర్తి బొజ్జ పెల్లి వినోద్ బొజ్జపెల్లి శ్రీనివాస్ ప్రభాకర్ యధండ్ల మహేష్ తదతరులు పాల్గొన్నారు.

మెడిగడ్డ, అన్నారం బ్యారేజీ పూర్తి గేట్లు ఎత్తివేత

నవతెలంగాణ-మహాదేవపూర్

రాష్ట్రవ్యాప్తంగా కురిసిన వర్షాలకు కాళేశ్వరం వద్ద గోదావరి నీటి ప్రభావం పెరిగి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు రెండు రోజుల నుండి వర్షాలు కాస్త తగ్గి ఆదివారం గోదావరి ప్రభావం తగ్గుతుండడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. దీంతో కాస్త వరద ప్రభావం తగ్గినా ఇంజినీరింగ్ అధికారులు ఆయా బ్యారేజీల గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీ 85 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ నుండి వస్తున్న వరద ప్రవాహానికి మేడిగడ్డ బ్యారేజీకి 546330 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో పూర్తిగా 85 గేట్లు తెరిచి అదే స్థాయిలో 546330 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. మేడిగడ్డలో ప్రస్తుతం 95.10 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. తెలంగాణ మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ప్రాణహిత నదులకు వచ్చే వరద ప్రవాహంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాలేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి 11.720 మీటర్ల లెవల్‌తో ప్రవహిస్తోంది. దీంతో అధికారులు రెండవ ప్రమాద హెచ్చరికనువిరమించుకున్నారు. అన్నారం బ్యారేజీకి ఎగువ నుండి 64128 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది బ్యారేజి మొత్తం 66 గెట్లకు గాను 5 గేట్లు ఎత్తి 6414 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు .దీంతో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీలు నిండు కుండను తలపిస్తున్నాయి.

25వ రోజుకు చేరిన జిపి కార్మికుల సమ్మె

నేడు కలెక్టర్ ముట్టడి జయప్రదం చేయాలి

నవతెలంగాణ-చిట్యాల

జిపి కార్మికులు చేపట్టిన నిలవధిక సమ్మె ఆదివారం నాటికి 25వ రోజుకు చేరుకుంది ప్రభుత్వం జిపి కార్మికుల పట్ల వివక్ష చూపుతూ వారి డిమాండ్లను నెరవేర్చకపోవడం వల్ల ఈనెల 31న సోమవారం రాష్ట్ర జిపి కార్మికుల జేఏసీ జిల్లా జేఏసీ పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు జిపి కార్మికుల మండల సంఘం అధ్యక్ష కార్యదర్శులు మేదరి రాజేందర్ జిల్లేల కుమార్ తెలిపారు. అనునిత్యం గ్రామాల్లో పనులు చేస్తూ గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దే జిపి కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే కలెక్టరి ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిపి కార్మికులను చర్చలకు పిలవాలని వారు డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న జిపి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిపి కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

శాంతించిన గోదావరి

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

వారం రోజులుగా ఉగ్రరూపం దాల్చిన గోదావరి తగ్గిపోయి శాంతించింది.శనివారం సాయంత్రం నాటికి కూడా రెండవ ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహించిన గోదావరి ఆదివారం సాయంత్రం నాటికి పూర్తిగా తగ్గిపోయి 14. 600 మీటర్లతో ప్రవహిస్తుంది .ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు లేనందున వరదల ప్రవాహం కూడా పూర్తిగా తగ్గిపోయింది. దాంతో గోదావరికూడ పూర్తిగా తగ్గిపోయి ప్రవహిస్తుంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు వరద ముప్పు నుండి ప్రస్తుతం కోలుకొని ప్రయాణాలు కొనసాగిస్తున్నారు.

వట్టీ వాగు పై హై లేవల్ బ్రిడ్జీ మంజూరు చేయించాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం నుండి గూడూరు వెళ్లే ప్రధాన రహ దారి మార్గంలో ఉప్పరపల్లి అర్పణపల్లి గ్రామ మధ్యలో వట్టి వాగు పైన హై లెవెల్ వంతెన నిర్మించెల కృషి చేయాలని ప్రతి సంవత్సరం వర్ష కాలంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని విద్యార్థులు, రైతులు,వ్యాపారులకు చాలా ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారం చూపించాలని భారస జిల్లా అధ్యక్షులు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవితను కలిసి వినతిపత్రం అందజేసిన కేసముద్రం గ్రామ సర్పంచ్ బట్టు శ్రీనివాస్,అర్పణపల్లి గ్రామ సర్పంచ్ స్వరూప సోమయ్య, ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సారయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణ రావు, బబ్బురి ఉప్పలయ్య, శాగంటి రాములు, రాజబోయిన యాదగిరి, కంది వెంకన్న, ఏర్పుల వెంకన్న, బిర్రు వెంకన్న అందజేశారు. వెంటనే సానుకూలంగా స్పందించి వట్టి వాగును, ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి తర్వలోనే శాశ్వత పరిష్కారం తీసుకునేలా చూస్తానని హామీ ఇచ్చారు.

భాధిత కుటుంబాలకు అండగా ఉంటాం : జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

భాదిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉండి ఆదుకుంటామని రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చీటూరు గ్రామంలో మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు మాతృ మూర్తి ఉప్పల పద్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా హాజరై వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కిష్టగూడెం గ్రామంలో భారాస యువ నాయకులు యకన్న గారికి స్వల్ప అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించారు .5000/- ఆర్థిక సహాయం అందజేశారు. నెలపొగుల గ్రామంలో రాష్ట్ర మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యక్తిగత డ్రైవర్ భీమగాని అనిల్ తండ్రి భీమాగాని శ్రీనివాస్ నిన్నటి రోజున మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.వారితో పాటుగా స్థానిక ప్రజా ప్రతినిధులు గణపతి, సోమలక్ష్మీ ,రాజిరెడ్డి,శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, బాలరాజు, కుమార్, గంగధర్, రాంచందర్, నాగేందర్, ఆనందం, శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

హరి రామ సంకీర్తనలో మండల భజన మండల ఆహ్వానం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కట్కూర్ గ్రామానికి చెందిన శ్రీ శివరామకృష్ణ భజన మండలికి తిరుమలలోని అఖండ హరినామ సంకీర్తన నుండి ఈ నెల 31 వ తేదీన బజన కార్యక్రమం చేయాల్సిందిగా పిలుపు రావడంతో నేడు తిరుపతికి బయలుదేరి వెళ్ళామని భజన మండలి సభ్యులు తరలి వెళ్లిన వారిలో సభ్యులు చింతల బాలయ్య, పోలోజు రామబ్రమ్మం, మూషిణిబాబు, కనకయ్య, పోలోజు కనకాచారి, మహేష్ వెంకన్న, యదగిరి, గొడుగు బాలరాజు తరలి వెళ్లారు.

కొమ్మూరి పరామర్శ

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో గుర్రాల రవీందర్ రెడ్డి భార్య మరణించగా వారి కుటుంబాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పరామర్శించిన ఆయన స్వగృహంలో కలిసి ఆ కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. ఆయనతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లెల్ల సిద్ధారెడ్డి, ఎంపీటీసీ నల్లగోని బాలకిషన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు ఇల్లు కూలడంతో నిరశ్ర రాలైన కుటుంబం

నవతెలంగాణ-బచ్చన్నపేట

వర్షం తగ్గుముఖం పట్టీనప్పటికీ పది రోజులుగా కురిసిన వర్షాలకు మండల కేంద్రంలోని పొదిల కవిత పూసలి కుటుంబానికి చెం దిన పెంకుటిల్లు భారీ వర్షాలకు శుక్రవారం రాత్రి కూలిందనీ బాధిత కుటుంబం తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు సర్పంచ్ కోరారు.

పలువురికి సన్మానం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని చిన్నరామచర్ల గ్రామానికి చెందినన మల్లారెడ్డి, పురుమ నర్సిరెడ్డి, బచ్చన్నపేట గ్రామానికి చెందిన డాక్టర్ కృష్ణ, బోడ గుంటి మల్లయ్య , కొత్త పల్లి రాజయ్య, కృష్ణ శర్మ, వలబోజు శ్రీనివాస్, మచ్చ నరేందర్, పొచన్నపెట గ్రామానికి చెందిన కార్తీక్ శర్మ, కేతోజు భాస్కర్, పులిగిల్ల బాలరాజులకు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కలిసి బేజాడి బీరప్ప సన్మానించారు.బిజెపి నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ బిజెపి బచ్చన్నపేట మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు అఫ్జల్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నవీన్, గణేష్, గద్ద రాజు పెండెం నగేష్, రాంబాబు, రాములు, రవీంద్ర చారి, సాంబన్న, సాంబయ్య, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని స్కూల్ పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని తయారు చేసే క్రమంలో మహారాష్ట్ర నుండి ఇక్కడికి తీసుకు వస్తున్న బెల్లం వాహనం మండల అభివృద్ధి కార్యాలయంలోకి వెల్లే క్రమంలో గత పది రోజులుగా కురిసిన మండల కేంద్రం నుండి అంజయ్య నగర్‌లోని ట్యాంకు వద్దకు జెసిబీతో తీసిన పైపులైను గుంతలో ఒక్కసారిగా కుంగిపోవడం జరిగింది. సుమారు రెండు గంటలపాటు వాహనాన్ని రెండు జెసిపిల సాయంతో బయటకు లాగడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇక్కడి కాలనీవాసులు ఒకసారి ఎక్కడ పడిపోతదా అన్న భయభ్రాంతులకు గురయ్యారు. చివరకు ఎటువంటి ప్రమాదం జరగకుండా ట్రక్కును బయటకు లాగడంతో కాలనీవాసులు ఊపిరిపించుకున్నారు.

తెలంగాణలో మణిపూర్ కుట్రలకు తెరలేపిన బీజేపీ

అదిలాబాద్ ఎంపీ సోయంబాబు రావుని సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-నర్మెట్ట

తెలంగాణలో లంబాడీలను గిరిజన జాబితా నుండి తొలగించాలని మణిపూర్ తరహాలో పోరాటం చేస్తామని ఆదిలాబాద్ బీజేపీ పార్లమెంట్ సభ్యులు సోయం బాబురావు ప్రకటించడాన్ని సేవాలాల్ సేననర్మేటమండల అధ్యక్షులు ధారావత్ రమేష్ నాయక్ ఖండించారు.రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్ది పొందేందుకే ఇటువంటి వ్యాఖ్యలు చేశారన్నారు. బీజేపీ పార్టీ అండదండలతోనే ప్రశాంతంగా ఉన్న గిరిజనుల మధ్య ఘర్షణలకు తెరలేపారని ఆరోపించారు. ఒకవైపు యావత్ దేశం బీజేపీ పాలిత మణిపూర్ మారణ హోమంపై స్పందిస్తుంటే సోయం బాబురావు మాత్రం ఇక్కడ అటువంటి మరణ హోమం తెలంగాణలో సృష్టిస్తామని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. గిరిజన తెగల ప్రజలపై దాడులు,హత్యలు,మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక హత్యాచారాలకు పాల్పడుతుంటే కనీసం ఖండించకూడా మతోన్మాదుల చేతిలో కీలుబొమ్మగా సోయం బాబురావు మారాడని విమర్శించారు. ఒకవైపు కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజన హక్కులకు భంగం కలిగే విధంగా గిరిజన ప్రాంతాల్లో ఉన్న అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టెందుకు నిన్న పార్లంట్‌లో చట్టం చేస్తే కనీసం పార్లమెంట్లో వ్యతిరేకించలేదని ఆరోపించారు. కేంద్రం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై గిరిజనులు పోరాడకుండా పక్కదారి పట్టించాలానే ఉద్దేశంతోనే బిజెపి పార్టీ ఇటువంటి కుట్రలు చేస్తున్నదని విమర్శించారు.లంబాడీలను గిరిజన జాబితా నుండి తొలగించాలని గతంలో ప్రధాని నరేంద్ర మోడీ గారికి 45 మంది బీజేపీ పార్లమెంట్ సభ్యుల సంతకాలతో మెమరాండం ఇచ్చారని, ఇప్పుడు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, గిరిజన వ్యవారాల శాఖ మంత్రులకు మెమొరాండం ఇచ్చారని అన్నారు. రాజ్యాంగబద్ధంగా 1976లో ఎస్టీ జాబితాలో కలిపిన లంబాడీ గిరిజనులను తొలగించడం సాధ్యం కాదని సోయం బాబు రావు కు తెలిసినా ఆదివాసి గిరిజనులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకే బిజెపి నాటకం ఆడుతోందని అన్నారు. సోయం బాబురావు వ్యాఖ్యలపై రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సోయం బాబురావు వ్యాఖ్యలపై గిరిజన తెగల మధ్య ఘర్షణ జరుగుతే అందుకు బిజెపి పార్టీనే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మండల కార్యవర్గ సభ్యుడు ధారావత్ నరేష్, బాలు, లక్ష్మణ్, మహేందర్, హుస్సేన్, యాకూబ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఇబ్బందులను పట్టించుకోని పాలకులు

ఏఐసీసీ నాయకులు డాక్టర్ బొల్లపల్లి కృష్ణ

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని రామాలయం రోడ్డుపై ఇటీవల గాలి వానతో పెద్ద పెద్ద చెట్లు రోడ్డుపై పడి ప్రజలు వాహనదారులు పోకుండా చెట్లు పడ్డాయి. ఈ విషయం వాట్సాప్‌ల ద్వారా తెలుసుకున్న డాక్టర్ కృష్ణ తన సొంత డబ్బులతో జెసిబి సహాయంతో చెట్లను తొలగించడం జరిగింది. పాలకులు చేయలేని పని కాంగ్రెస్ నాయకులు కష్ట చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీభత్సమైన వాన గాలితో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్న స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ఇంట్లో ఉంటున్నారు తప్ప ప్రజా సమస్యలు పట్టించుకోవడంలేదని ధ్వజమెత్తారు. నాలుగు రోజులైనా చెట్లపై రోడ్లు పడిన. రహదారులు తెగి వాహనాలు ప్రజలు వెళ్లకుండా ఇబ్బందులు పడుతున్న స్థానిక సర్పంచ్, అధికారులు పాలకులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. వడ్డే గూడెంలో రహదారి తెగి, నల్ల పైపులైను పలిగిపోయి వడ్డే గూడెం గ్రామానికి నాలుగు రోజుల నుండి వాటర్ రాకుండా స్థానిక సర్పంచ్ పట్టించుకోవడంలేదని తెలియజేశారు. మండలంలోని సూరారం గ్రామం నుండి హిమ్మత్ నగర్‌కు వచ్చే రహదారి పూర్తిగా ధ్వంసమై బస్సు కూడా ఆగిపోయిందని తెలియజేశారు. గతంలో పరిశీలించి ముందస్తుగా చెప్పడం జరిగిందన్నారు. శంకర్ తండా వద్ద కూడా వానలకు రోడ్డుపై వాటర్ వెళుతూ ఉంటే వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే సూరారంలో, శంకర్ తండా ఆర్ అండ్ బి రోడ్లలో కల్వర్టును నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాలలో నిరుపేదల ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులైన వారికి ప్రభుత్వం ఆదుకోవాలని తెలియజేశారు. పాలకులకు ప్రజా సమస్యలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు.వానకు దెబ్బతిన్న రహదారులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలు ప్రభుత్వం పట్టించుకొని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జెడ్పీటిసి పట్టపురి సదయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎండి హబీబ్ ఖాన్ ,మండల పార్టీ ఉపాధ్యక్షులు నాంచార్ల యాదగిరి, జఫర్గడ్ మండల సీనియర్ నాయకులు డాక్టర్ సోమనారాయణ, డాక్టర్ రత్నాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పట్టపురి విజయ్, ఎల్ల గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జోరుగా జంపింగ్ జపాంగులు

మానుకోటలో నయా పాలి 'ట్రిక్స్' - టికెట్ ఆశావాహులలో టెన్షన్- ట్రెండు మార్చిన లీడర్లు

నవతెలంగాణ-మహబూబాబాద్

రాజకీయాలలో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఉండరు అంటారు ఇది మహబూబాబాద్ నియోజక వర్గంలో అక్షరాల నిజం అని అనిపించక మానదు ఎం దుకంటే ఇక్కడ ద్వితీయ శ్రేణి నాయకులలో ఎలాంటి టెన్షన్ ఆందోళన ఉండదు నియోజకవర్గంలో నయా పాలిటిక్స్ నడుస్తున్నాయి. నాయకులు ట్రెండ్ మార్చారు నాయకులకు పార్టీలు మార్చడం చొక్కా విడిచి వేసుకున్నంత ఈజీగా మారింది గత రెండు దశాబ్దాలుగా లీడర్లు నయా ట్రెండ్ అవలంబిస్తున్నారు గతంలో ద్వితీయ శ్రేణి నాయకులు తాము నమకున్న నాయకునికి అండగా నిలిచేవారు తాము నమ్ముకున్న నాయకునికి టికెట్ వచ్చినా రాకపోయినా గెలిచినా ఓడిన ఆయన వెంటే ఉండేవారు కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు గతంలో లీడర్లు ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీకి చచ్చేంత వరకు నమ్మకంగా ఉండేవారు కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు గతంలో ఏ పార్టీకి చెందిన నాయకులైన ఆ పార్టీలోని వర్గంలోని తమ నాయకునికి నమ్మిన బంటుగా ఉండేవారు కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు ప్రధానంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు నయా ట్రెండ్ అవలంబిస్తున్నారు. రాష్ట్రంలోఉద్యమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎంపీ ఎమ్మెల్యే లు రాత్రికి రాత్రి పార్టీలు ఫిరాయించడం సూదిలో దారం ఎక్కించినంత ఈజీగా మారింది ఒక పార్టీ నుంచి అష్ట కష్టాలు పడి కార్యకర్తలను వేదికగా చేసుకొని పదవిని అలంకరించిన నాయకులు రాత్రి కి రాత్రి అధికార పార్టీలో చేరిపోయారు తాము నమ్ముకున్న నాయకుడు పార్టీ మార్చి వేయడంతో ఆ పార్టీలో ఉన్న కరుడుగట్టిన పార్టీ కార్యకర్తలు ఏం చేయాలో అర్థంకాక జుట్టు పీక్కున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి ఎమ్మెల్యేలే పార్టీలు మార్చాగా లేనిది తాము పార్టీ మారితే తప్ప అంటూ ద్వితీయ శ్రేణి నాయకులు కూడా ట్రెండ్ మార్చినారు రాబోయే ఎన్నికల్లో నయా ట్రెండ్ కోసం తమ సత్తా చూపడం కోసం ఎదురుచూస్తున్నారు. మానుకోటలో అధికార పార్టీలో నాలుగు వర్గాలు ఉండగా ప్రజా ప్రతినిధులు లీడర్లు కార్యకర్తలు కూడా నాలుగు వర్గాలుగానే ఉండాలి కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు రాబోయే ఎన్నికలలో తమ నాయకునికే టికెట్ ఇవ్వాలని పోరాడే సాహసం చేయడానికి లీడర్లు సిద్ధంగా లేరు ఎమ్మెల్యే అభ్యర్థుల కోసం తాము ఎందుకు బదనం కావాలని తమ భవిష్యత్తు ఎందుకు నాశనం చేసుకోవాలని తెరచాటు రాజకీయం కొనసాగిస్తున్నారు ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులతో అంటి ముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు ఆయన టికెట్ కోసం ఈయన టికెట్ కోసం మేమెందుకు పోరాటం చేయాలి టికెట్ తెచ్చుకున్నోడే మా అభ్యర్థి కదా అంటూ సూక్తులు సుద్దులు వల్లిస్తున్నారు టికెట్ తెచ్చుకున్న అభ్యర్థికి ప్రచారం చేస్తాం గెలిస్తే ఆయన వెంట ఉంటాం లేకుంటే ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీలో లోకి పోతాం గెలిచిన ఎమ్మెల్యే నే మా నాయకుడు అంటూ రాజకీయాలకు కొత్త అర్థాలు నేర్పుతున్నారు. రేపు ఏ పార్టీ గెలుస్తుందో ఎవరికి టికెట్ వస్తుందో ఎవరూ గెలుసారో వారి కోసం మనకెందుకు చింత. ఎమ్మెల్యేగా గెలిచిన అభ్యర్థి సంకలో చేరితే సరి కదా అంటూ చమత్కారాలు విసురుతున్నారు. గత రెండు దశాబ్దాలుగా మానుకోట రాజకీయాలు 4 ఎన్నికల పరిశీలిస్తే ఇది నిజమే అని అనిపిస్తుంది గతంలో నలుగురు అభ్యర్థులు గెలిచినప్పుడు ఒంటరిగానే వచ్చారు. ప్రజలే వారిని గెలిపించి ఎమ్మెల్యేలు చేశారు కానీ వారు గెలిచిన తర్వాత వారి చుట్టూ లీడర్లు చేరారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు అధికార పార్టీ ఎమ్మెల్యే వర్గంలో చేరిపోయారు రాత్రికి రాత్రి తమ పార్టీని కండువాను మున్నేరు వాగులో ముంచేశారు.గెలిచిన ఎమ్మెల్యేల ఇలాకాలో చేరిపోయారుఇప్పుడు రాజకీయాల్లో ఉన్న నాయకులు 90 శాతం మంది కండువాలు మార్చిన వారే50 శాతం మంది లీడర్లు ఎన్నికల్లో లేకుండానే ఎమ్మెల్యే గెలిచిన తర్వాత పార్టీలో చేరిన వారే అని చెప్పక తప్పదు ఇదే క్రమంలో రాబోయే ఎన్నికలలో కూడా లీడర్లు ఇదే పందా వహిస్తున్నారు రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనే చింత వారికి లేదు ఏ పార్టీ గెలుస్తుందో అనే భయం వారికి లేదు ఏ అభ్యర్థి ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ సాధిస్తారో అనే సందిగ్ధం వారికి లేదు తమ నాయకుడు గెలుస్తాడో లేదో అని చింత సంకోచం వాళ్లకు లేదు.ఎందుకంటే మహబూబాబాద్ నియోజకవర్గంలో గెలిచిన సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు వార్డ్ మెంబర్లు మెజార్టీ ప్రజాప్రతినిధులు పార్టీ మారిన వారే ఉన్నారు మళ్లీ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి చేరడానికి జంపింగ్ జ పాంగో అనడానికి సిద్ధంగా ఉన్నారు ఇది మానుకోటలో నడుస్తున్న నయా ట్రెండు.

సంతాపం తెలిపిన నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ,ఎంపీటీసీ కామ్రేడ్ బండ కింది బాల నారాయణ భార్య కామ్రేడు బండ కింది బాల మణి ఆదివారం ఉదయం 10 గంటల సమయాన గుండెపోటుతో మరణించడం జరగడంతో ఆమె ఆత్మకు శాంతి కలగాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ అలాగే అమరజీవి కామ్రేడ్ బాలమణి గారు అకాల మరణానికి సంతాపం తెలియజేస్తూ ఆమె సుదీర్ఘ కాలం పాటు సిపిఎం పార్టీ సభ్యురాలుగా సార్వపురం గ్రామంలో అనేక పోరాటాలలో గ్రామ సమస్యల మీద పనిచేసినదని అన్నారు అలాగే మహిళా సమస్యల మీద కూడా పోరాటాలలో పాల్గొన్నదని అన్నారు ఆమెకు మండల కమిటీ ఆధ్వర్యంలో సగడ ప్రాణుభూతి తెలుపుతూ ఆత్మకు శాంతి కలగాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మిన్నపురం ఎల్లయ్య తాడెం రాములు తాడూరు నరసయ్య అన్నబోయిన రాములు గంగరబోయిన సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ అరాచకానికి మోడీ బాధ్యత వహించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మానవీయత మరచి భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా , సభ్య సమాజం తలదించుకునేలా మణిపూర్‌లో జరిగిన సంఘటన హేయమైన చర్యగా వర్ణిస్తూ, ఈ తీరు మతతత్వ అరాచకానికి బీజేపి మోడీ బాధ్యత వహించాలని, మణిపూర్‌లో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు. నియోజక వర్గ కేంద్రంలో నిర్మల మాత దేవాలయ కథోలిక సంఘం ఆధ్వర్యంలోమణిపూర్ మారణహోమానికి నిరసనగా ఆదివారం శాంతియుత ర్యాలీ నిర్వహించగా మేజర్ జీపీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. మతాలు ముఖ్యం కాదు, మానవత్వం ముఖ్యమని, మతతత్వం వద్దురా మానవత్వం ముద్దురావంటి నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగ్నంగా మహిళల ఊరేగింపు ఒక పాశవికమైన చర్యగా సభ్యసమాజం తలదించుకునేలా ఉందని అన్నారు.నిందితులు ఏ స్థాయి వారైనా ఎక్కడ ఉన్నా విడిచిపెట్టకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా, శాంతిని నెలకొల్పాలని కోరారు. డా. బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం కల్పించిన మత విశ్వాసం, విభిన్న మతాల పట్ల గౌరవం, మత సామరస్యాన్ని నెలకొల్పే దేశమంటే, సర్వ సత్తాక లౌకిక ప్రజాస్వామ్య దేశంగా పేరొందిన దేశం భారతదేశమని అన్నారు. మణిపూర్‌లో మతోన్మాద సంఘవిద్రోహ శక్తులు 153 చర్చిలు, సుమారుగా 7000 ఇండ్లను ధ్వంసం చేశారని తద్వారా 50 వేల మంది నిరాశ్రయులైనారని అన్నారు. ప్రజలను రక్షించడంలో బీజేపి పూర్తిగా వైఫల్యం చెందారని మండిపడ్డారు. మణిపూర్ ప్రజలను రక్షించాలనిఅరాచకాలు జరుగకుండా శాంతికి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఫాదర్ థామస్ కిరణ్, వెల్ ఫ్రెడ్, భరత్, ఎంపిటిసి సింగపురం దయాకర్, రాజు, మధు, వెంకటయ్య, జీడి ప్రసాద్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

స్థానికంగా ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నట్టా.. లేనట్టా

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నియోజక వర్గకేంద్రంలో ప్రభుత్వ ఉన్నట్టా లేనట్టా ఉన్నట్టా లేనట్టా అని కాంగ్రెస్ పార్టీ వరంగల్ వెస్ట్ నియోజక వర్గ ఇంచార్జీ కొలిపాక సతీష్ ప్రశ్నించారు. ఆదివారం ప్రభుత్వ అనుపత్రిని పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ప్రజల మెరుగైన వైద్య సదుపాయంపై స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని అన్నారు. ఆసుపత్రిలో సరైన వైద్య సిబ్బంది లేకపోవడంతో అనేక మంది ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గతంలో ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న సమయంలో వంద పడకల ఆసుపత్రి చేస్తానన్న హామీ ఏమైందని అన్నారు. అరకొర వసతులు, చాలీ చాలని వైద్యులతో కొనసాగించే కంటే ఆసుపత్రిని ఎత్తివేస్తే బాగుండదాని ఎద్దేవా చేశారు. ఒక్కరంటే ఒక్కరూ కూడా సరైన వైద్యుడు ఉండరు.. ఇటీవల కాలంలో కొత్తగా వచ్చారన్న డాక్టర్లు కూడా అందుబాటులో లేరని ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు వంద పడకల ఆసుపత్రి, పూర్తి వైద్యులు, అన్ని వసతులు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల మల్లేశం, జిల్లా ఓబిసి సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ కోల శ్రీనివాస్, గుర్రం సోమయ్య, జంపాల శ్రీనివాస్, కలకోల రఘు, పొన్న శేఖర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి సాదం రమేష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ గుట్ట ప్రాంగణంలో ప్రతీ ఆదివారం నిర్వహించే వారసంతలో ప్రజల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా కార్యదర్శి సాదం రమేష్ తెలిపారు. గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని జిల్లాల వ్యాప్తంగా అంగడి సర్వే పిలుపులో భాగంగా ఆదివారం జిల్లా బందం మేకల మల్లేష్, బోళ్ల రాజ్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రెండవ తిరుపతిగా విరాజిల్లుతున్న శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఎంతో ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రమని అన్నారు. చిల్పూర్ గుట్టలో దాదాపుగా 1956 నుంచి అంగడి కొనసాగుతుందని, ఉమ్మడి జిల్లాలోని మొట్టమొదటిగా ఈ అంగడికి పేరుందనిఅన్నారు. దేవాదాయ శాఖ నిర్లక్ష్య ధోరణితో కనీస వసతులు లేవని అన్నారు. ప్రతీ ఏటా గణనీయమైన ఆదాయం వస్తున్నప్పటికీ అమ్మకం కొనుగోలుదారులు ప్రజల సౌకర్యార్థం షెడ్స్ , తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం లేదని, పశువులు నీళ్ల తాగేందుకు నీటితోట్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి, తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ కార్యదర్శి ఆవుల ప్రభాకర్, సొసైటీ అధ్యక్షులు కట్ట కొమురయ్య, ఆసరి రాజయ్య కర్రే నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 24 వ వార్డు శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ సీతామహాలక్ష్మి ఆదేశాల మేరకు మారినేని వెంకన్న కౌన్సిలర్ మారినేని వెంకన్న పేదలకు బియ్యం పంపిణీ చేశారు వర్షం కారణంగా పనుల్లోకి పోలేక ఉపాధి లేక జీవనోపాధి కరువై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న 25 కుటుంబాలకు బియ్యం నిత్యం సరుకులు కూరగాయలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పిట్టల గోపాల్ మర్నెనీ కిరణ్ కుమార్ వెన్నమల్ల అజయ్ గుర్రాల శీను తుడుం నాగరాజు మాదరబోయిన విజయ్ నరేష్ మంద మురళి పంజా సుమన్ స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

సమ్మె విచ్చిన్నానికి కాకుండా విరమణ కోసం పాటుపడండి

సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-బయ్యారం

న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయితీ సిబ్బంది చేస్తున్న సమ్మె విచ్చిన్నం కోసం కాకుండా విరమణ కోసం పాటుపడాలని పంచాయితీ పాలక వర్గాలకు, అధికారులకు సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం 25వ రోజు సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామల్లో పారిశుద్ధ కార్మికులందరూ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువమంది పనిచేస్తున్నారని, ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకోవడం చాలా దుర్మార్గమని విమర్శించారు. అనేక సంవత్సరాల నుంచి గ్రామాల్లో పారిశుధ్య పనులు చేస్తున్నటువంటి కార్మికుల పైన ప్రభుత్వం వివక్షత చూపించడం చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు రోజు రోజుకి నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతుంటే వచ్చే వేతనాలు సరిపోక, సక్రమంగా అందక అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. ఇలాంటి తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మె చేస్తుంటే సహకారం అందించి సమస్యలు పరిష్కారం కోసం కషి చేయాల్సింది పోయి బయటి వ్యక్తులతో పనులు చేయిస్తూ ఘర్షణ వాతావరణం సష్టించడం తగదన్నారు. సమ్మెకు కారణం ప్రభుత్వమని జరిగే పరిణామాలకు కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జీవో 51 రద్దు చేసి, జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ్మె పై ప్రభుత్వం స్పందించకపోతే 31న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడంతో పాటు సమ్మెను మరింత ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్ష, కార్యదర్శులు యస్.కే.లతీఫ్, అశోక్ నాయకులు ఏకాంబరం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

భూమి ఆక్రమించారని కలెక్టర్కు ఫిర్యాదు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని భగత్ సింగ్ నగర్ కాలనీలో తనకున్న 200 గజాల ఇంటి స్థలాన్ని కొంతమంది నాయకులు ప్రభుత్వ అధికారులు ఆక్రమించారని ఆరోపిస్తూ ఎర్రోజు పద్మ అనే మహిళా జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసింది ఆమె తెలిపిన కథనం ప్రకారం తనకు 1998లో అప్పటి మండల తహసిల్దార్ భగసింగ్ నగర్‌లో 200 గజాలు ఇంటి స్థలం కేటాయించారని ప్రొసీడింగ్ నెంబర్ 7991/ 98 ఇంటి పట్టా ఇచ్చారని తెలిపారు. మా భూమి చుట్టూ తాను కంచ నిర్మించుకున్నానని తెలిపారు. కొంతమంది నాయకులు ఆభూమిని కబ్జా చేసి ఒక ప్రభుత్వ అధికారికి విక్రయించారని ఆయన ఇంకొకరికి విక్రయించారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని తన భూమి తనకు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ వేడుకున్నారు

జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 వేల మంది జిపి కార్మికులు గత 25 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా జులై 31న మహబూబాబాద్ కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. ఆదివారం తొరూరులోని అమరవీరుల స్తూపం వద్ద 25వ రోజుకు చేరిన కార్మికుల దీక్షాశిబిరాన్ని సందర్శించి ప్రసంగించారు. జిపి కార్మికుల ఓపికను పరీక్షించొద్దని సోమవారం జరిగే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఆ డిమాండ్లన్నీ ఆమోదించాలని, బేషరతుగా జిపి కార్మిక జేఏసీతో చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే ఆగస్టు 1న జరుగు రాష్ట్ర జేఏసీ సమావేశంలో పలు కీలకమైన నిర్ణయాలు తీసుకొని సమ్మెను మరింత ఉదతం చేస్తామని తెలిపారు. జిపి కార్మికులను అధికారులు ముఖ్యంగా ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు బెదిరింపులకు పాల్పడటం, తొలగిస్తామని భయపెట్టడం అప్రజాస్వామిక చర్య అని ఆయన అన్నారు. మహబూబాబాద్ జిల్లా వ్యాపితంగా వందలాదిమంది కార్మికులు ఈనెల 31న ఉదయం 10 గంటలకు మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్ వద్దకు చేరుకొని కలెక్టరేట్ వరకు భారీ నిరసన ర్యాలీని చేయనున్నామని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంతోష్, రామ్ రెడ్డి, శ్రీను, మహేష్, రాజు, ఏకాంబరం, వెంకన్న, నాగమ్మ వెంకటలక్ష్మి తదితరులు ప్రసంగించారు.

విద్యుత్ షాక్ తో బాలుడు మృతి

నవతెలంగాణ-బయ్యారం

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో బాలుడు మతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ధరావత్ భాస్కర్, కళ్యాణి దంపతుల కుమారుడు అర్జున్ (3) ఫ్రీజ్ కు విద్యుత్ ప్రసరించి షాక్ తో మతి చెందినట్లు తెలిపారు. ఈ సంఘటనతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

మిత్రుడికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రానికి చెందిన 1997-1998 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన బండ్ల శ్రీనివాస్ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయాలు అవ్వడం జరిగింది. మిత్రుడి యొక్క ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండడంతో పదవ తరగతి తోటి మిత్రులు వైద్య సహాయం కోసం పదవ తరగతి మిత్రులందరికీ 25వేల ఆర్థిక సాయం ఆదివారం మిత్రునికి శ్రీనివాస్ అందించడం జరిగింది. తమ మిత్రులు ఇలాంటి ఆపదలో ఉన్న మిత్రబందం ఆదుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఎదలాపురం మదన్మోహన్, బైరి రవి, బి గోపాల్, ఈ విజయ్, రుద్రపు రాజు, అన్నబోయిన సంపత్, బి వెంకటేశ్వర్లు, బజ్జూరి శ్రీధర్, నంచర్ల రాజు పాల్గొనడం జరిగింది.

చిల్పూర్ అంగడిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి సాదం రమేష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ గుట్ట ప్రాంగణంలో ప్రతీ ఆదివారం నిర్వహించే వారసంతలో ప్రజల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా కార్యదర్శి సాదం రమేష్ తెలిపారు. గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని జిల్లాల వ్యాప్తంగా అంగడి సర్వే పిలుపులో భాగంగా ఆదివారం జిల్లా బందం మేకల మల్లేష్, బోళ్ల రాజ్ కుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రెండవ తిరుపతిగా విరాజిల్లుతున్న శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఎంతో ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రమని అన్నారు. చిల్పూర్ గుట్టలో దాదాపుగా 1956 నుంచి అంగడి కొనసాగుతుందని, ఉమ్మడి జిల్లాలోని మొట్టమొదటిగా ఈ అంగడికి పేరుందనిఅన్నారు. దేవాదాయ శాఖ నిర్లక్ష్య ధోరణితో కనీస వసతులు లేవని అన్నారు. ప్రతీ ఏటా గణనీయమైన ఆదాయం వస్తున్నప్పటికీ అమ్మకం కొనుగోలుదారులు ప్రజల సౌకర్యార్థం షెడ్స్, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం లేదని, పశువులు నీళ్ల తాగేందుకు నీటి తోట్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి, తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మం డల కమిటీ కార్యదర్శి ఆవుల ప్రభాకర్,సొసైటీ అధ్యక్షులు కట్ట కొమురయ్య, ఆసరి రాజయ్య, కర్రె నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ సేవల ద్వారా లభించే సంతృప్తి వెలకట్టలేము : డా. ఆర్య

నవతెలంగాణ-జనగామ

లయన్స్ క్లబ్ ద్వారా చేసే సేవా కార్యక్రమాల వల్ల లభించే సంతప్తి వెలకట్టలేమని 320ఎఫ్ జిల్లా వైస్ గవర్నర్ లయన్ డా. కౌడి చంద్రశేఖర ఆర్య అన్నారు. శనివారము రాత్రి కెమిస్ట్ భవన్ హాల్ లో జరిగిన లయన్స్ క్లబ్ జనగామ బిబాయిజ్ నూతన కార్యవర్గ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ఇన్స్టలేషన్ అధికారిగా పాల్గొని వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ అధ్యక్షుడు బుక్క బాలభర్ద్వాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువ దంపతులు సభ్యులుగా ఉన్న బాయిజ్ క్లబ్ జిల్లాలో ఆదర్శ క్లబ్‌గా రాణించాలని ఆకాంక్షిస్తూ క్లబ్ ద్వితీయ కార్యవర్గం అధ్యక్షునిగా లగిశెట్టి కిషోర్, ఉపాధ్యక్షులుగా కందుల శ్రీకాంత్, కొలిపాక బాలరాజు, కార్యదర్శిగా కన్న శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా కే. రాజు, కోశాధికారిగా డా .దుడుక శివ శం కర్ రావు, వారి కార్య వర్గ సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తక్షణ పూర్వ జిల్లా గవర్నర్, మల్టిపుల్ జిల్లా సంయుక్త కార్యదర్శి కన్న పరశురాములు మాట్లాడుతూ ప్రస్తుత జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వర రావు తలపెట్టిన ఉచిత అల్పాహార అన్న ప్రసాద వితరణ కార్యక్రమం హన్మకొండ, వరంగల్, తొర్రూరు తో పాటు జనగామ చంపక్ హిల్స్ మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిలో జూలై 1 నుండి ప్రారంభించిన ఉదయం అల్పాహార అన్న ప్రసాద వితరణ కార్యక్రమం సంవత్సరం పాటు కొనసాగుతుందని ఈ ప్రత్యేక సేవా కార్యక్రమంలో భాగస్వాములైన లయన్స్ సభ్యులను అభినందించారు. వసుధైక కుటుంబం లయన్స్ సంస్థలో సభ్యులుగా చేరీ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల లభించే సంతప్తి వెలకట్టలేమని అంటూ సేవాభిలాషులందరు ఈ సంస్థలో చేరాలని కోరారు. ఈ సందర్భంగా లయన్స్ సంస్థలో చేరిన నూతన సభ్యుల చేత రీజియన్ చైర్మన్ కే. రాజశేఖర్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు.జిల్లా క్యాబినెట్ కార్యదర్శి సిహెచ్ వేంకట రమణా రెడ్డి మాట్లాడుతూ క్లబ్ లు దత్తత చేసుకున్న గ్రామాలలో చేపట్టవలసిన కార్యక్రమాలు, జూలై నెలలో చేయవలసిన పనుల గురించి వివరించారు. నూతన కార్యవర్గాలను అభినందిస్తూ జిల్లా నాయకులు వి.ప్రసాదరావు, ఎన్. సుధాకర రెడ్డి, ఆర్. రమణా రెడ్డి, పి. హరికిషన్ రెడ్డి, కుర్రేముల యాదగిరి, పి. జయపాల్ రావు, ఎన్. రవీందర్, ఏ.ప్రభాకరరావు, మార్గం ప్రభాకర్, జి. ప్రమోద్కుమార్, క్రిష్ణ జీవన్ బజాజ్, జోన్ చైర్మన్‌లు పి. వెంకటరెడ్డి, టి.సిద్దిమల్లయ్య, ఇ. నరేందర్, ఆమంచ మధుసూదన్, రీజియన్ కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీ సోయం బాబురావు దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రంలో ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు గిరిజనుల పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.పిసిసి మెంబర్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, ఏబిఎస్ఎస్, ఎల్ హెచ్ పి ఎస్, జి వి ఎస్, ఎస్ఎఫ్ఐ, సంఘాల నాయకులు పాల్గొని గిరిజనుల పట్ల ఎంపీ సోయం బాబురావు అణిచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఎంపీ సోయం బాబురావు బేసరత్తుగా గిరిజన శంభాగంపన చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గిరిజన సంఘాల నాయకులువాసు నాయక్, స్వామి నాయక్, కౌన్సిలర్ అనిత నాయక్, నరేష్ నాయక్, రాజేందర్ నాయక్, ధర్మ బిక్షం నాయక్, గోర్సింగ్ నాయక్, లచ్చిరాం నాయక్, డాక్టర్ రఘు నాయక్, డాక్టర్ బాలాజీ నాయక్, లచ్చి రామ్ నాయక్, గూర్సింగ్ నాయక్, నవీన్ నాయక్, రవి నాయక్, నరసింహ శివరాం, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్ కుమార్‌ను అభినందించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రంలో ప్రసిద్ధిచెందిన ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ కరెస్పాండంట్ బక్క ప్రవీణ్ కుమార్‌కి డాక్టరేట్ వచ్చిన సందర్భంగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆదివారం ఎమ్మెల్యే క్యాంపస్‌లో అభినందించారు. హెచ్.ఎస్.సి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రవీణ్ కుమార్‌కు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సేవలకు తగ్గ గుర్తింపు అని అన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌ను యాదగిరి రెడ్డి శాలువతో సత్కరించారు. ఈ అభినందన కార్యక్రమంలో జనగామ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు దేవునూరి సతీష్, బిఆర్ఎస్ యూత్ నా యకులు సునీల్ ప్రకాష్, బక్క లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కమిటీ హాలుకు 20 లక్షలు మంజూరు

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని ముదిరాజ్ కులస్తులందరూ కలిసి ఆదివారం హనుమకొండలోని కడియం శ్రీహరి నివాసంలో మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిసి ముదిరాజ్ కమిటీ హాల్కు నిధులు ఇవ్వాలని కోరగా వెంటనే స్పందిస్తూ 20 లక్షలు మంజూరు చేసినట్లు తెలియజేశారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని కుల వత్తులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి కుల వత్తులను ఆదుకుంటున్న ఘనత సీఎం కేసీఆర్ కి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కుక్కల సారంగం, ముదిరాజ్ కులస్తులు తిప్పరపోయిన కష్ణ, ఉప్ప స్వామి, కుమార్, అనిల్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-తరిగొప్పుల

కవిగా, సామాజిక వేత్తగా, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా మండలానికి జంగ వీరయ్య చేసిన సేవలు చిరస్మరణీయం అని ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె హుస్సేన్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ జంగా వీరయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా తెలంగాణ ఫొటో వీడియో గ్రఫర్స్ సంక్షేమ సంఘం కుటుంబ భరోసా పథకంలో భాగంగా స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఆదివారం ఫోటోగ్రాఫర్స్ మండల అసోసియేషన్ అధ్యక్షుడు నాం శ్రీనివాస్ అధ్వర్యంలో ఎర్పాటు చేసిన సంస్మరణ సభలో పాల్గొని బాధిత కుటుంబ సభ్యులకు రూ.145000 చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మునగాల శైలేందర్, ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, యం ప్రకాశ్, జిల్లా బాధ్యులు గోలి చంద్రప్రకాష్, వలబోజు శ్రీనివాస్, సుంకరి యాదగిరి, తాండ్ర ప్రవీణ్. ఉడుగుల క్రిష్ణ,మెరుగోజు సుధాకర్,విజయ్ కుమార్, రాంబ్రహ్మాచారి, తిరుమలేష్,వినయ్ పాల్గొన్నారు.

ముంపు ప్రాంత ప్రజలకు అన్నదానం

నవతెలంగాణ- కోల్ బెల్ట్

మోరంచపల్లి ముంపు ప్రాంత ప్రజల కోసం తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం, రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు భూపాలపల్లి జిల్లాలో వరద ఉధతికి జలదిగ్బంధంలో చిక్కుకున్న మోరంచపల్లిని ప్రజా సంఘాలు , శ్రేణులతో కలిసి ఆదివారం వారు పరిశీలించారు . అనంతరం రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ కరనటకువు సమ్మయ్య,తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి ద్వారా జలదిగ్బంధంలో చిక్కుకున్న మోరంచపల్లికి 100 కోట్ల రూపాయలు కేటాయించి,తక్షణమే పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు . రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలకు వరదల్లో చిక్కుకొని మతి చెందిన 30 మంది కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వరద తాకిడికి ప్రధాన కారణం ఫ్లవర్ ప్లాంట్ చుట్టు వాటర్ స్టోరేజ్ కోసం నిర్మించిన ఫ్లవర్ ప్లాంట్ చుట్టూ చెరువు గోడలు, అదేవిధంగా మోరంచ వాగు చుట్టూ కుంటలను రియల్ ఎస్టేట్ పేరిట మట్టితో కుంటలను సమానం చేసి కొంతమంది రాజకీయ నాయకులు రియల్ ఎస్టేట్ కు పాల్పడడమే కారణం అని మండిపడ్డారు. వందల కోట్లతో హైదరాబాద్ లో దుర్గం చెరువు,కరీంనగర్ లో మానేరు నదిపై నిర్మించిన తీగల ఆధారిత వంతెనలపై ఉన్న శ్రద్ధ ముఖ్యమంత్రి కేసీఆర్ కు గ్రామీణ ప్రాంతాల్లో వాగులపై బ్రిడ్జిలు నిర్మించడంలో లేదని ధ్వజమెత్తారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీసం రోడ్డు మార్గాలు వేయడంలేదన్నారు. బడ్జెట్ లో వరద ప్రభావిత ప్రాంతాల కోసం కేవలం నాలుగు శాతం నిధులు మాత్రమే కేటాయిస్తున్నారని అన్నారు. జలదిగ్బంధంలో చిక్కుకున్న వరద బాధితులకు ప్రజా సంఘాలు తోడుగా ఉంటాయని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలోఐఎఫ్టియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చంద్రగిరి శంకర్, కొత్తపల్లి ఉప సర్పంచ్ మరి శంకర్, మార్క వెంకన్న, కర్ణాటకపు లెనిన్, పొట్ల నాగేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి డిఎంఎఫ్టి నిధులు కేటాయించాలి

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

ప్రతి ఏడాది సింగరేణి యాజమాన్యం స్థానిక ఎమ్మెల్యే కు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ కింద రెండు కోట్ల రూపాయలు ఏరియా అభివద్ధి కోసం కేటాయించడం జరుగుతున్నది. అట్టి ఫండ్ ను ప్రస్తుతం వరదల్లో సర్వసం కోల్పోయిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి గ్రామానికి కేటాయించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డికి సూచించారు. భూపాలపల్లి ఏరియాలోని అన్ని కార్మిక సంఘాలు సంయుక్తంగా నిర్ణయించుకొని ప్రతి సింగరేణి ఉద్యోగి నుండి వెయ్యి రూపాయలు తమ జీతాలలో కట్ చేసి సుమారు 50 లక్షల రూపాయలు మోరంచ బాధితులకు ఆర్థిక చేయూత ప్రకటించడం జరిగిందని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో భద్రాచలం వరద బాధితులకు 1000 కోట్ల రూపాయల సహాయం ప్రకటించి నేటి వరకు ఇవ్వలేదని విమర్శిస్తానే, మోరంచ బాధితులకు 1000 కోట్ల ఆర్థిక సహాయం ప్రకటించాలని, మతి చెందిన ప్రతి కుటుంబానికి 30 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఐఎన్ టి యుసి తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిరంగి రాజయ్య, సంధి జనార్ధన్, మంగళంపల్లి బాలరాజు, బండి శ్రీనివాస్, బండి వెంకటేష్, పొనగంటి కష్ణ, సిహెచ్ లక్ష్మీనారాయణ, కూతురు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

టీయూడబ్ల్యూజే (ఐజెయూ) జిల్లా అధ్యక్షుడు సతీష్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జర్నలిస్టు ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని టియుడబ్ల్యూజేఐజేయు జిల్లా అధ్యక్షుడు సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో జర్నలిస్టుల కు కేసీఆర్ ఇచ్చిన హామీలను వంటనే అమలు చేయాలని పోస్ట్ కార్డులతో నిరసన తెలిపి, సీఎం కేసీఆర్ కి పోస్ట్ కార్డులు పంపించిన చేశారు.ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ మాట్లాడుతూ....తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మర్చిపోయి, రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కషి చేస్తున్న ప్రభుత్వం జర్నలిస్టులను మాత్రం గాలికి వదిలేసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది ఏళ్లగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంలో నిర్లక్ష్యం వహించడం సరైనది కాదాన్నారు.జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్ట్ లకు జిల్లాలో, మండలాలలోపని చేస్తున్న జర్నలిస్టులకు మండలాలలో ఇండ్ల స్థలాలు కేటాయించి, గహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేసి, రాష్ట్రంలోని అన్ని కార్పొరేట్ వైద్యశాలలో హెల్త్ కార్డులు పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలకు సంబంధించి అన్ని హామీలు అమలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టామని,అయిన ప్రభుత్వంలో చలనం లేకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని, హెచ్చరించారు. యూనియన్ ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్, జిల్లా జాయింట్ సెక్రటరీ ఎం. ప్రభాకర్, చొప్పరి రాజు ఈసీ మెంబర్, రాజయ్య, రాగం కుమార్, సహాయ కార్యదర్శి పూర్ణ చందర్, జిల్లా దాడుల నివారణ కమిటీ మెంబర్ కరెంగుల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు సట్ల మురళి,శ్రీశైలం, మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు రాళ్ళ బండి శ్రీనివాస్, సెక్రటరీ రాజు, జిల్లా జాయింట్ సెక్రటరీ ఐలయ్య యాదవ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్

నవతెలంగాణ- ములుగు

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఫ్రెండ్లీ ప్రభుత్వం అని తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) ములుగు జిల్లా అధ్యక్షుడు ఏళ్ళ మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఏటూరునాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశం లో జిల్లా అధ్యక్షుడు పాల్గొని మాట్లాడుతూ కేవలం కొంతమంది సంఘ నాయకులను తన గుప్పిట్లో పెట్టుకుని లక్షలమంది ఉపాధ్యాయ ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్నారని, కేవలం మాటలకే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా కొత్తగా సమస్యలు సష్టించి సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న తరుణంలో మరో కొత్త సమస్యగా సమస్య పరిష్కారాన్ని దారిమళ్లిస్తున్నారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో పెండింగ్లో ఉన్న వివిధ రకాల బిల్లులను ఉపాధ్యాయ, ఉద్యోగులకు మంజూరు చేయాలని కోరారు. గత పీఆర్సీలో ఉపాధ్యాయ, ఉద్యోగులకు జరిగిన నష్టాన్ని నివారిస్తూ ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే పిఆర్సి కమిటీ ని వెంటనే ఏర్పాటు చేసి ఇంటీరియం రిలీఫ్ (ఐఆర్)ప్రకటించి అమలు చేయాలని, అలాగే గత 8 సంవత్సరాలుగా ఎటువంటి ప్రమోషన్ లు లేకుండా ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థ ఇబ్బంది ఎదురుకుంటున్న ఈ తరుణంలో ప్రభుత్వం చొరవ తీసుకొని న్యాయ స్థానం పరిధి లోని కేస్ లను ఎత్తివేసే విదంగా తగు చర్యలు తీసుకొని ఆగస్ట్ లో ప్రమోషన్ల మరియు బదిలీలు చేపట్టాలని రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఉద్యోగుల కు సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏటూరునాగారం మండల ప్రధాన కార్యదర్శి వంకుడొత్ రాంబాబు, వెంకటాపురం మండల అధ్యక్షుడు పండ రామారావు , కన్నాయిగూడెం మండల అధ్యక్షురాలు సుమలత,తాడ్వాయి అధ్యక్షుడు సల్లూరి రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

మేడారం, పరిసర గ్రామాలలో వైద్య శిబిరాలు

629 ఇండ్లు జ్వరం సర్వే

నవతెలంగాణ -తాడ్వాయి



విస్తారంగా కురిసిన వర్షాలకు మేడారం జంపన్న వాగు పొడవున ఉన్న పరిసర గ్రామాలలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య ఆదేశాల మేరకు ఆదివారం తాడ్వాయి, కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఆరు బందాలుగా ఏర్పడి మేడారం, ఊరట్టం, కొత్తూరు, రెడ్డిగూడెం, కన్నెపల్లి గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించారు. గ్రామాల్లో 629మంది ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. ఔట్ పేషెంట్లను 57 మందిని పరీక్షించారు. 26 జ్వరం వచ్చిన కేసులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అందరికీ మలేరియా టెస్టులు కూడా నిర్వహించారు కానీ ఎవరి కూడా పాజిటివ్ రాలేదు. 433 అనారోగ్యంతో ఉన్న చిన్న పిల్లలను పరీక్షించి మందులు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విస్తతంగా వర్షాలు రావడంతో వరద పొంగిపోయింది కాబట్టి కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వం పంపిణీ చేసిన దోమతెరలు వాడాలని సూచించారు. పగిలిపోయిన గోళాలు, చిప్పలు, సీసాలలో ఉన్న నీటిని తొలగించాలని తెలిపారు. అందరూ జాగ్రత్తగా ఉండాలని అందు బాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు రణధీర్, చిరంజీవి, కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రంజిత్, డిపిఎమ్ఓ సంజీవరావు, హెచ్ ఈఓలు బల్గూరి సమ్మయ్య, ఓ సమ్మయ్య సూపర్వైజర్లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

1356 మందికి వైద్య పరీక్షలు

72 మందికి రక్త నమూనాల సేకరణ

వరద ప్రాంతాల ప్రజలు వైద్య అధికారుల సూచనలు పాటించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ- ములుగు



లోతట్టు వరద ముంపు గ్రామాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 1356 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 72 మంది జ్వర పీడితులకు రక్త నమూనాలు సేకరించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆదేశాల మేరకు జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలలో వైద్య ఆరోగ్య శిబిరాలను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులచే ఆదివారం నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రము తాడ్వాయి వైద్యాధికారి డాక్టర్ రణధీర్, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ రంజిత్ ఆధ్వర్యంలో మేడారం గ్రామం, ఊరటం గ్రామం, కొత్తూరు గ్రామం ,రెడ్డిగూడెం గ్రామం, కన్నెపల్లి గ్రామం, మేడారం కాలనీ, గంగారంలలో నిర్వహించారు. రోయ్యూరు వైద్యాధికారి డాక్టర్ సుమలత చే బానజీ బంధం గ్రామం, ఎలిసెట్టి పల్లి గ్రామం, రొయ్యూరు గ్రామం లో నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము కొడిశాల వైద్యాధికారి డాక్టర్ పవన్ చే కాల్వపల్లి గ్రామం ,నార్లాపూర్ గ్రామం లో వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కన్నాయిగూడెం డాక్టర్ సుచరిత చే దొడ్ల గ్రామం, కొత్తూరు గ్రామం, చిన్న బోయినపల్లి గ్రామంలలో నిర్వహిం చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి పస్రాచే ప్రాజెక్టు నగర్ లో నిర్వహించారు.ఇందులో ఇంటింటికి ప్రతి గహాన్ని సందర్శించి ఫీవర్ సర్వే నిర్వహించి, వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు.అన్ని వైద్య శిబిరాల్లో మొత్తము 1356 మందికి రోగులను పరీక్షించారు. ఇందులో 72 మందికి జ్వరాలు ఉన్న వారిని గుర్తించి వారి నుండి రాపిడ్ రక్త పరీక్షలు నిర్వహించారు.వారందరికీ కూడా మందులు అందించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ప్రజలను ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారు ఇచ్చిన పిలుపుమేరకు ప్రజలకు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, త్రాగునీటి వనరులన్నింటిని తప్పక క్లోరినేషన్ చేయాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే తినాలని తెలిపారు.నిల్వ ఆహార పదార్థాలు కుళ్ళిపోయిన పండ్లు కూరగాయలు తినకూడదని,ఆహారం తీసుకునే ముందు మలవిసర్జన తర్వాత చేతులు తప్పక సబ్బుతో శుభ్రంగా కడుకోవాలని అన్నారు.అతిసారం బారిన పడినవారు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని, దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సంప్రదించాలని తగిన చికిత్స పొందాలని అన్నారు. దోమతెరలు ప్రతి ఒక్కరు వాడాలని, నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయాలని ఇంటి చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండేట్లు చూడకూడదని అవగాహన కల్పించారు. ఈ సమయంలో వరద ప్రభావిత ప్రాంతాలలో ఎక్కువగా పాముకాటు, తేలుకాటుకు గురి అవుతారని ప్రజలు జాగ్రత్తగా మసులుకోవాలని, రాత్రిపూట సమయంలో జాగ్రత్తగా ఉండాలని,బయట గనుక వెళ్ళినట్లయితే టార్చ్ లైట్ వెంట తీసుకెళ్లాలని, తగిన చికిత్స పొందాలని తెలిపారు.ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినట్లయితే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యుని సంప్రదించాలని తగిన చికిత్స పొందాలని తెలిపారు.

కాంగ్రెస్ అండగా ఉంటుంది : ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట



అకాల వర్షాల వల్ల జంపన్న వాగు ఉధతికి ముంపుకు గురైన ప్రాజెక్ట్ నగర్ గ్రామస్తులను ఆదివారం ములుగు ఎమ్మెల్యే సీతక్క పరామర్శించి ధైర్యం చెప్పి అండక ఉంటామని భరోసా కల్పించారు. గ్రామంలో వరదల వల్ల సర్వస్వం కోల్పోయిన కుటుంబీకులను పరామర్శించి వారికి అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. అలాగే ధైర్యంగా ఉండండి నష్టపోయిన ప్రతి ఒక్కరికీ నష్ట పరిహారం అందించేలా చర్యలు చేపడతానని, ప్రభుత్వంపై పోరాటం చేసి అయిన వరద బాధితులకు సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, గొల్లపల్లి రాజేందర్ గౌడ్, పన్నాల ఎల్లారెడ్డి పిఎసిఎస్ చైర్మన్, మండల ఇంఛార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జెట్టి సోమయ్య, పంగ శ్రీను, దేపాక కష్ణ, యనమద్దిని శ్రీను, మిరియాల యాదగిరి రెడ్డి తదితర గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



గిరిజనులకు ఐటిడిఏ అండగా ఉంటుంది

ఐటిడిఏ పిఓ అంకిత్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

లోతట్టు గ్రామాల ప్రజలు అధైర్య పడకుండా ఉండాలని, తామంత అండగా ఉంటామని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. ఆదివారం మండలంలోని ఎలిశెట్టిపల్లి గ్రామానికి ఎన్‌డీఆర్ఎఫ్ బోటులో జంపన్నవాగు దాటి గిరిజనులకు నిత్యావసర సరుకులను అందజేశారు. వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న 70 కుటుంబాలకు ఐటీడీఏ ద్వారా 25 కిలోల సన్నబియ్యంతోపాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. దుప్పట్లు, టవల్, బెడ్‌షీట్లు కూడా పంపిణీ చేశారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు వేగంగా చేయించాలని పీఓ అంకిత్ ఎంపీడీఓ కుమార్‌ను ఆదేశించారు. రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఇచ్చిన ప్రతిపాదనల మేరకు గిరిజన సహాయ నిధి కింద ఐటీడీఏ ద్వారా బాదితులకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని పీఓ గిరిజనులకు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి, తహశీల్దార్ వీరస్వామి, సీఐ రాజు, ఎస్ఓ రాజ్‌కుమార్, ఎంపీడీఓ కుమార్, చెల్పాక ఎంపీటీసీ కోట నర్సింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలం ఇంచర్ల గ్రామ ఉపసర్పంచ్ సొనవేని కుమార్ తండ్రి పెద్ద ఓదెలు శనివారం మతిచెందగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొరిక గోవింద్ నాయక్ పరామర్శించి ఆదివారం పెద్ద ఓదెలు చిత్రపటానికి నివాళు లర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి అయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఆయన మతికి సంతాపం ప్రకటించారు. అనంతరం జంగాల పల్లి గ్రామానికి చెందిన శ్రీపాద హైమవతి ఇటీవల మతి చెందగా ఆమె నివాసంలో కుటుంబ సభ్యులు,స్థానిక నాయకులతో కలిసి ఆమె చిత్రా పటాన్నికి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి సంతాపం ప్రకటించారు.50 కేజీల ల బియ్యం ఆమె కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధికార ప్రతినిధి ముడుతన పెళ్ళి మోహన్,గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్టి బాబు,అమర్ సింగ్,బల్గురి నవీన్, ఇంచెర్ల,జంగాల పల్లి గ్రామాలకు చెందిన పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో వైద్య సేవలు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండలంలోని దొడ్ల, మల్యాల, కొండాయి గ్రామాల్లోని ముంపు ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడానికి ఏటూరునాగారం మండలంలోని రొయ్యూర్, కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది ఆదివారం ఏటూరునాగారం నుంచి జంపన్నవాగు దాటి బోటులో లోతట్టు గ్రామాలకు తరలివెళ్లారు. వరదల్లో చిక్కుకొని గాయపడిన పలువురికి వైద్య చికిత్సల అందించారు. గర్భిణులు, చిన్నారులు, మహిళలు, వద్ధులకు వైద్యులు సుమలత అభినవ్, మౌనిక, గిరి, అన్విషా, ప్రణీత, సుచరిత పరీక్షలు చేసి మందులు అందజేశారు. వారికి వరదల భయంపొగొట్టే విదంగా వైద్యులు ఇంటింటా తిరుగుతూ భయపడాల్సిన అవసరం లేదని, ప్రతి రోజు మెరుగైన వైద్యం అందిస్తామని భోరసా కల్పించారు. ఎలాంటి ఒత్తిడికి గురికావద్దని కౌన్సిలింగ్ చేశారు. గ్రామంలో కలియ తిరిగి బ్లీచింగ్, క్లోరినేషన్ చేయించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది భాస్కర్, పుణ్యవతి, ఆదిలక్ష్మి, ఓంప్రకాష్, సమ్మక్క, ధనలక్ష్మి, పలువురు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు

నవతెలంగాణ -తాడ్వాయి

విస్తారంగా వర్షాలు కురిసి మేడారం జంపన్న వాగు పరిసర గ్రామాలైన మేడారం, ఊరటం, కన్నెపల్లి, కాల్వపల్లి, వెంగళాపురం, కొత్తూరు, ఎల్బాక, మేడారం, ఇవేగాక మిగతా మొత్తం 18 గ్రామపంచాయతీలో నిరవధిక సమ్మెలో ఉన్న గ్రామపంచాయతీ సిబ్బంది కారోబర్లు మానవ దక్పథంతో ఆదివారం గ్రామపంచాయతీ సిబ్బంది జిల్లా నాయకుడు దెబ్బకట్ల నారాయణ ఆధ్వర్యంలో విధులు నిర్వహించారు. మండలంలోని 18 గ్రామాల ప్రజలకు అంటువ్యాధులు సోకకుండా మేమున్నాం అంటూ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. రోడ్ల పైన పేరుకుపోయిన బురద చెట్లు పారిశుద్ధ్యం నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ డస్టింగ్ చేశారు. 25 రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోయినా ప్రజల సమస్యలే వారి సమస్యలుగా వెన్నంటి మేము న్నామంటూ అడ్డువ్యాధులు అవ్వకుండా విధులు నిర్వహించారు. అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో అవగాహన కల్పించారు. గ్రామాల్లోని ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా వార్డ్ నుండి రక్షణ కోసం సమ్మెలో ఉన్నా కూడా వారికి రక్షణగా గ్రామపంచాయతీ సిబ్బంది మేమున్నామని విధులు నిర్వహించారు. 18 గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులు పూర్తిగా విధుల్లో నిర్వహించి పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించారు. మేడారం జంపన్న వాగు పరిసర ప్రాంత గ్రామాలలో పారిశుద్ధ్యం ఎక్కువ లోపుంచడంతో పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ సిబ్బంది ల మనసు అర్థం చేసుకొని, రాష్ట్ర ప్రభుత్వం వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి న్యాయం చేయాలని తాడ్వాయి మండలం గ్రామపంచాయతీ కారోబర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, కారోబర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వరద బాధితులకు అండగా ఉంటాం..

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని అప్పాజీపేట గ్రామంలో ఆదివారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా మండలం లోని అప్పాజీ పేట గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. అనం తరం గ్రామస్తుల సమావేశంలో పలిమెల ఎస్సై అరుణ్ మాట్లా డుతూ ఈ నెల 28 నుండి మావోయిస్టుల వారోత్సవాలు ఉన్నందున గ్రామాలలో అనుమానితులు ఎవరైనా కనిపిస్తే మాకు సమాచారం ఇవ్వాలని అన్నారు. మావోయిస్టులకు సహకరించడం లేదా ఆశ్రయం కల్పించడం చట్టరిత్యా నేరమని అన్నారు. మావోయిస్టుల గురించి ఎటువంటి సమాచారం అయిన పోలీస్ లకు అందించాలి సూచించడం జరిగింది. అనుమాని తులకు, కొత్త వారికి ఆశ్రయం కలిగించకూడదని అన్నారు. కొత్తవారు ఎవరైనా గ్రామం లోకి వస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. గ్రామస్తులు ఎవరు కూడా ఎటువంటి నేరాలకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎస్సై అరుణ్ గారితో పాటు, సివిల్ స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.లక్ష రూపాయలు విరాళం

నవతెలంగాణ - ములుగు

గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపుకు గురైన వరుద బాధితులకు సహాయం అందించడం కోసం ఎమ్మెల్యే సీతక్క పిలుపు మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ ఆధ్వర్యములో 1 లక్ష రూపాయల విరాళంను కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క కు ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ భారీ వర్షాల మూలాన ములుగు నియోజక వర్గం లోని అనేక గ్రామాలు పూర్తిగా నీట మునిగి నిలువ నీడ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, బాధితులకు అండగా ఉండటం కోసం నేను ఇచ్చిన పిలుపు మేరకు యూత్ కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన విరాళం ముంపుకు గురైన బాధితుల కుటుంబాలకు మహిళా సోదరి మనులకు చీరలు అందించడం కోసం ఉపయోగిస్తామని అన్నారు. ఆపదలో ఉన్న ప్రజలకు అండగా ఉండటం కోసం దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, నల్లేల భరత్ కుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ పాల్గొన్నారు.

బద్దం పార్వతమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామ సర్పంచ్ బద్దం లింగారెడ్డి తల్లి బద్దం పార్వతమ్మకు ములుగు ఎమ్మెల్యే సీతక్క ఘన నివాళి అర్పించారు. ఆదివారం మండలంలోని పస్రా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బద్దం లింగారెడ్డి తల్లి పార్వతమ్మ పెద్దకర్మకు ఎమ్మెల్యే సీతక్క హాజరై పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. పార్వతమ్మ ఒక మంచి చల్లని తల్లి అని, పార్వతమ్మ మతి తీర్చని లోటని ఎమ్మెల్యే అన్నారు. లింగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి మండల ఇంఛార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, ఎస్.సి. సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు, బట్టలు పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

వరదల వల్ల నష్టపోయిన ప్రాజెక్టు నగర్ గ్రామంలో చేతన ఫౌండేషన్ ద్వారా ములుగు ఎమ్మెల్యే సీతక్క నిత్యవసర సరుకులు బట్టలు పంపిణీ చేశారు. ఆదివారం మండలంలోని ప్రాజెక్టు నగర్ గ్రామంలో ఇటీవల వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలకు చేతన్ ఫౌండేషన్ ద్వారా నిత్యావసరాలు మరియు బట్టలను పంపిణీ కార్యక్రమం సర్పంచ్ సనప సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సీతక్క హాజరై నిత్యవసరాలు, బట్టలు వరద బాధితులకు పంపిణీ చేశారు. వరద బాధితులకు అండగా నిలబడి నష్ట పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో పాటు వరదల వల్ల ఇల్లు కూలిపోయిన కుటుంబాలకు రెండు పడక గదుల ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి సీతక్క విజ్ఞప్తి చేశారు. వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు. నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి బాధితులకు నష్ట పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ని అధికారులను కోరారు. జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, మండల ఇంఛార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, పంగ శ్రీను పాల్గొన్నారు.

చేతన ఫౌండేషన్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ -తాడ్వాయి

విస్తారంగా వర్షాలు కురిసి వరద ప్రవాహంలో పూర్తిగా అన్ని కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న కొత్తూరు గ్రామ ప్రజలకు నిత్యవసర సరుకులు అందించిన చేతన ఫౌండేషన్ దాతల సహకారం మరువలేనిదని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఆదివారం మండలంలోని ఊరటం గ్రామపంచాయతీ పరిధిలో గల కొత్తూరు గ్రామంలో వరద బాధితులకు చేతన ఫౌండేషన్ దాతల సహకారంతో నిత్యవసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా ములుగు ఎమ్మెల్యే సీతక్క, చేతన ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికి అండగా నిలబడి నష్టం జరిగిన ప్రతి ఒక్కరికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా యూత్ అధ్యక్షులు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, గౌరవ అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, డైరెక్టర్ యానాల సిద్ధి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు, నాయకులు పాక రాజేందర్, కోటే నరసింహులు, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్పరవీందర్, సోషల్ మీడియా ఇన్చార్జి గజ్జల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ డిప్యూటేషన్స్ రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ- ములుగు

ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్స్ రద్దు చేయాలనీ,జిల్లా విద్యాశాఖ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలనీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి ప్రభుత్వ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్ అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా రవి హాజరై మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఉపాధ్యాయుల అక్రమ డిప్యుటేషన్ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. ఏకోపాధ్యాయ పాఠశాల అని చూడకుండా అక్రమ డిప్యూటేషన్ ఇవ్వడం వలన ఆ పాఠశాల మూతపడే ప్రమాదం ఉందన్నారు. ఏజెన్సీ మండలంలోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల అవసరం నిమిత్తం విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న ములుగు జిల్లా కేంద్రంలోని పాఠశాలలకు డిప్యూటేషన్ ఇచ్చారనీ దీనివలన ఏజెన్సీ పాఠశాలల్లోని విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. ముందుగా ఏ మండలంలోని అన్ని కాంప్లెక్స్ లో ఉపాధ్యాయులను అందులోనేసర్దుబాటు చేసిన తర్వాతనే మిగిలిన ఉపాధ్యాయులను పక్క మండలంలో సర్దుబాటు చేయాల్సి ఉందన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం జరపకుండానే అక్రమ డిప్రెషన్ల కార్యక్రమం పూర్తి చేశారన్నారు. సొంత నిర్ణయాలతో అక్రమ డిప్యూటేషన్ ఆర్డర్ కాపీ ఇచ్చి అటు ఉపాధ్యాయులని వెళ్లిపోమని చెప్పారనీ, ఎంఈఓ ఆఫీసులో కానీ,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు దగ్గర గాని చెప్పకుండానే రిలీవ్ కాకుండానే వెళ్లిపోయారనీ అన్నారు. ఇది ఏమిటి అని అడిగితే మాకు డీఈవో ఆర్డర్ కాపీ ఇచ్చారని అంటున్నారన్నారు. ఈ డిప్యుటేషన్లు మాకు ఏమీ తెలియదని మండలంలోని ఎంఈఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వాపోతున్నారన్నారు. వివిధ కారణాలు జూపి జూన్ మాసంలోనే అక్రమ డిపటేషన్ పూర్తి చేశారన్నారు. ఇలా ములుగు జిల్లా విద్యలో ముందంజు ఉండకుండా ఉపాధ్యాయులు లేకుండాచేయిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారినీ వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పూణేం పవన్, శివ, మురళి, స్వామి, ధనుష్ పాల్గొన్నారు.

మతుడి కుటుంబాన్ని పరామర్శించిన సబ్ రిజిస్టర్ తస్లీమా

నవతెలంగాణ- ములుగు

మతుడి కుటుంబాన్ని సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆదివారం పరామర్శించారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన సోనవేని పెద్ద ఒదేలు ఇటీవలే అనారోగ్యంతో మరణించాగా విషయం తెలుసుకున్న తస్లీమా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ఫోటోకి పూలతో నివాళలర్పించారు.అతడి మరణం బాధాకరమని, మతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు, ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు..

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
సోమవారం 31 జూలై 2023



రాలేక పోలేక ప్రయాణికుల ఇబ్బందులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

పసర నుండి 163 వ జాతీయ రహదారి వెంట ఇతర ప్రాంతాలకు ప్రయాణికులు రాలేక పోలేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. గుండ్ల వాగు వంతెన కు ఇరువైపులా పడిన గుంతలను శుక్రవారం ఎన్ హెచ్ అధికారులు పూడ్చివేసి రాకపోకలకు అనుకూలంగా చేశారు. శనివారం సాయంత్రానికి కూడా పసరా నుండి ఏటునాగారం బస్సులను నడవనీయకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఏటునాగారం మంగపేట వాజేడు వెంకటాపురం కన్నయ్య గూడెం భద్రాచలం మణుగూరు ప్రాంతాల నుండి వరంగల్లు హైదరాబాదు వెళ్లాల్సిన ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. కార్లను సైకిల్ మోటార్లను టాటా మ్యాజిక్ లను అనుమతిస్తున్న పోలీసులు బస్సులను అనుమతించకపోవడం ఏంటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. అనుమతి వచ్చేవరకు బస్సులను అనుమతించపోమని సంబంధిత పోలీసు అధికారులు తెలుపుతున్నారు. 26వ తారీకు నుండి ఇప్పటివరకు బస్సులను గడపకపోవడం వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదే అదనగా ప్రైవేటు వాహనాలు డబుల్ చార్జీలను వసూలు చేస్తున్నారు. ప్రైవేటు వాహనాలకు అనుమతించిన వారు ప్రభుత్వ బస్సులను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వమే ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లుగా అనిపిస్తోందని కొందరు ప్రయాణికులు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. మంత్రుల అధికారుల రాజకీయ పార్టీల నాయకుల ఎమ్మెల్యేల కాన్వాయిలకు అనుమతి ఇచ్చినప్పుడు సామాన్య పౌరులు ప్రయాణించే బస్సులకు ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని అడుగుతున్నారు. సోమవారం నుండి పాఠశాలలు ప్రారంభమవుతున్నందున విద్యార్థులను చేర్పించేందుకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి అధిక మొత్తంలో చార్జీలను చెల్లించుకోవడం తప్ప గత్యంతరం లేదని అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు ప్రజా సమస్యలను పరిగణలోకి తీసుకొని ఏటూరు నాగారం వరకు బస్సులను అనుమతించాలని కోరుతున్నారు.

మోకుదెబ్బ హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా తోటకూరి రాందాస్ గౌడ్

నవతెలంగాణ - హన్మకొండ

మోకు దెబ్బ హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా తోటకూరి రామదాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ హన్మకొండ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ హాజరై నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా తోటకూరి రాందాస్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా తాళ్లపెల్లి వెంకన్న గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా పెరుమాండ్ల శ్రీ రాం గౌడ్, బీసు రాజశేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా మూల ప్రవీణ్ గౌడ్, మద్దెల వెంకన్న గౌడ్, పల్లె లక్ష్మినారాయణ గౌడ్, తడుక సతీష్ గౌడ్, గడ్డం నాగరాజు గౌడ్, కార్యదర్శులుగా వెలిశాల శ్రీనివాస్ గౌడ్, మోడెం మహేందర్ గౌడ్, తడుక రాజేందర్ గౌడ్, ప్రచార కార్యదర్శులుగా తిప్పని పవన్ గౌడ్, గడ్డ మీది అశ్విన్ గౌడ్, బూర సుమన్ గౌడ్, పెరుమాండ్ల వెంకటేష్ గౌడ్, పెసరు రాజు గౌడ్, అధికార ప్రతినిధులుగాగిరగాని రవీందర్ గౌడ్,దేశిని శ్రీనివాస్ గౌడ్, పెరుమాండ్ల సంతోష్ గౌడ్, కక్కెర్ల నివాస్ గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులుగా మదూరి శ్రీనివాస్ గౌడ్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ కోశాధికారి ఏవి బాలేషం గౌడ్, గుల్లపెల్లి ఉమేందర్ గౌడ్,మచ్చిక రాజు గౌడ్, గోడిశాల సదానందం గౌడ్,, రామగోని సుధాకర్ గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, గోపగాని వెంకన్న గౌడ్, పోశాల వెంకన్న గౌడ్, దొంతి సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముప్పవాని చెరువు గండి పూడ్చివేత

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముప్పవాని చెరువులోకి వరద నీరు భారీగా చేరడంతో గండి పడింది. సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి ఆదివారం 50 ట్రాక్టర్ల మట్టిని చెరువు గండి ప్రదేశంలో పోయించి గండిని పూడ్చివేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో గ్రామంలోని ముసలమ్మ కుంట, మైదం కుంట చెరువులు మత్తడిపోవడంతో ఈ నీరంతా గుడి చెరువులోకి వెళ్లిందని, దీంతో చెరువు కట్ట కోతకు గురైనట్లు తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారుల సూచనల మేరకు చెరువుల మరమ్మతు పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. చెరువుల ఆయకట్టు రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.



క్రైస్తవుల మహిళలపై దాడులను నివారించాలి: పాస్టర్స్

నవతెలంగాణ కమలాపూర్

భారతదేశంలో మణిపూర్ రాష్ట్రంలో, క్రైస్తవులపై, మహిళల మీద దాడులు చేస్తూ, క్రైస్తవ మందిరాలను కూల్చివేస్తూ, భయంకరమైన మతోన్మాదాన్ని సృష్టిస్తున్న కొంతమంది మూరు?ల విధానాలను నివారించాలని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో సబ్ స్టేషన్ నుండి కమలాపూర్ బస్టాండ్ కూడలి వద్దకు క్రైస్తవుల అదరం కలిసి శాంతియుతరాలి నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్స్ మాట్లాడుతూ శాంతి కొరకే ప్రార్థనలు చేసే క్రైస్తవులము మేము. దేశంకోసం, రాష్ట్రాన్ని కోసం, రాజకీయ నాయకుల కోసం, అధికారుల కోసం, అందరూ బాగుండాలనే మేము ప్రార్ధనలు చేసేవారమని అన్నారు. అలాంటి మా క్రైస్తవులను కొందరు మతోన్మాదులు దాడి చేయడం తీరుపై మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇలాంటి కార్యానికి పాల్పడుతున్నటువంటి దుర్మార్గులపై , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టపరి చర్య తీసుకొని అరెస్టు చేసి, ఇటువంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల క్రైస్తవులు మరియు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - నడికూడ

కమలాపురం మండలం వంగపెల్లి గ్రామ వాస్తవ్యులు రజక సంఘం నాయకులు కొలిపాక సాంబయ్య తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు), ఏసిపి సదానందం, సీఐ నాగేశ్వర్, ధర్మల సదానందం, ఇల్లందుల అశోక్, రజక సంఘ%శీ% నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాడు దేశ సేవ చేసి వచ్చాం.. నేడు ప్రజా సేవ చేస్తున్నాం

రాష్ట్ర మాజీ సైనికుల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు
డా.మాచర్ల బిక్షపతి



నవతెలంగాణ-ఆత్మకూర్

భారతదేశ రక్షణ కోసం గడ్డ కట్టే చలిని కూడా లెక్కచేయకుండా రక్షణగా ఉండి కంటికి రెప్పలా కాపాడామని తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డా. మాచర్ల బిక్షపతి అన్నారు. ఆదివారం వరంగల్ నుండి భూపాలపల్లికి జిల్లా మోరంచే గ్రామంలో వరద బీభత్సానికి అందులో చిక్కుకొని అనారోగ్యాలకు గురైన ప్రజలను కాపాడుతూ వారికి ఉచిత వైద్య సేవలు అందించి వస్తున్న క్రమంలో ఆత్మకూరులో రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బిక్షపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రెడ్డి లకు టి యు డబ్ల్యూ జే జిల్లా ఉపాధ్యక్షులు పొగాకుల ప్రభాకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సేవలందించిన వారికి సన్మానం అందించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ భారతదేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కాశ్మీర్ లో యుద్ధంలో పాల్గొన్న అనుభవంతో వరద బీభత్సంలో చిక్కుకున్న ప్రజలను రక్షిస్తూ వారికి ఉచిత వైద్య సేవలు అందించామన్నారు. ఎక్కడ ఏ అవసరం వచ్చినా తెలంగాణ ప్రజలకు సేవ చేస్తామన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బిక్షపతి ముదిరాజ్ జనరల్ సెక్రటరీ కరుణాకర్ రెడ్డి, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, చైర్మన్ భూపతి రెడ్డి,వైస్ చైర్మన్ ప్రదీప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

గుడి చెరువు మత్తడి మరమ్మత్తు పనులు

నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని గుడి చెరువు మత్తడి మరమ్మతు పనులను ఆదివారం స్థానిక సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి పర్యవేక్షణలో జరిపించారు. ' పెద్దకొడపాక గుడి చెరువు కట్టకు పొంచి ఉన్న ప్రమాదం, అధికారుల సూచనలతో చెరువు కుడివైపుకు గండి ఏర్పాటు' అనే కథనాన్ని నవతెలంగాణలో ప్రచురితమైన విషయం విధితమే. ఈ కథనానికి స్పందించిన నీటిపారుదల శాఖ డీఈ గిరిధర్, ఏఈ అమృత్ లు సందర్శించి చెరువు కట్టను పరిశీలించారు. చెరువు కట్టకు నష్టం వాటిల్లకుండా మత్తడి వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, ముళ్ళ కంపలను తొలగించి, మత్తడినీ లోతును చేయాలని సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డికి తెలియజేయగా, జెసిబి సహాయంతో మత్తడి మరమ్మతు పనులను చేయించారు. దీంతో మత్తడి గుండ నీరు విడుదల చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో చెరువులో నీటిమట్టం తగ్గిపోతుందనీ, చెరువు కట్టకి ఎలాంటి ప్రమాదాలు లేవని తెలిపారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టగానే కోతకు గురైన కట్టను మట్టితో నింపివేసి కట్ట మరమ్మతు పనులు చేస్తామని సర్పంచ్ ప్రకాష్ రెడ్డి తెలిపారు. దీంతో రైతులు ఊరట చెందారు.

ప్రమాదం అంచున ఆత్మకూర్ పెద్ద చెరువు కట్ట

పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు
ఆందోళనలో మత్స్యశాఖ సభ్యులు
జాడపత్తాలేని ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఎడతెరిపి లేకుండా కుండపోతగా కురిసిన భారీ వర్షాల వరద తాకిడికి ఆత్మకూర్ పెద్ద చెరువు కట్ట దెబ్బతింది..ఇరిగేషన్ అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదని ప్రమాదం జరిగితే ఆత్మకూర్, కామారం రెండు గ్రామాలకు భారీ నష్టం వాటిల్లుతుంది. ఆదివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్ట దాదాపు అరమీటర్ పొడవునా చెరువు కట్ట దెబ్బతింది. ఈ విషయాన్ని మత్స్యశాఖ చైర్మన్ బయ్య తిరుపతి ఇరిగేషన్ అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలిపిన స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ వర్షం కురిస్తే చెరువు కట్ట తెగిపోతే ముందుగా కామారం, ఆత్మకూరు గ్రామాలకు ప్రాణ నష్టంతో పాటు భారీగా ఆస్తి నష్టం వాటిల్లుతుందని రెండు గ్రామాల ప్రజలు అంటున్నారు. భూపాలపల్లి జిల్లాలోని మోరంచపల్లి లాగా ఈ ఘటన జరగ ముందు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కట్టను మరుమతి చేయాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



ఇరిగేషన్ అధికారులు స్పందించాలి

మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ బయ్య తిరుపతి

చెరువు కట్ట దెబ్బతిని ప్రమాదం అంచున ఉందని జిల్లా ఇరిగేషన్ అధికారులకు తెలిపామన్నారు. అయినా వారి స్పందించటం లేదు జిల్లా కలెక్టర్ చొరొచూపి ప్రమాదం జరగ ముందుకే పెద్ద చెరువు కట్టను మరమ్మతులు చేయించాలని కోరారు.



నూతన సీఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆటో డ్రైవర్లు

నవతెలంగాణ - నడికూడ

ఇటీవల పరకాల పట్టణ నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆదివారం నడికూడ మండల ఆటో డ్రైవర్లు సీఐ వెంకటరత్నం ను మర్యాదపూర్వకంగా కలిసి పుచ్చగుచ్చం అందజేసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు దురిశెట్టి రవి, మండల ఉపాధ్యక్షులు ఇనుగాల వంశీ, నడికూడ గ్రామ ఆటో యూనియన్ అధ్యక్షులు గోనెల రమేష్, గడ్డం స్వామి, పున్న%శీ% రమేష్, సమ్మయ్య, రాజు, మహేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

సీఐ కి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ రాజిరెడ్డి

నవతెలంగాణ - శాయంపేట

పరకాల రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన డి. మల్లేష్ ను పత్తిపాక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వీట్లు తినిపించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు అండగా ఉండి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చిట్టిరెడ్డి జైపాల్ రెడ్డి, నాయకులు బండ జయపాల్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊరుగొండ చెరువు కోతకు గురైన భాగాన్ని పరిశీలించిన నాయకులు

నవతెలంగాణ దామెర

దామెర మండలంలోని ఊరుకొండ చెరువు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముందు భాగము కోతకు గురి కావడంతో ఈ చెరువు దమ్మన్నపేట, ఊరుగొండ, దుర్గంపేట మూడు గ్రామాల లో గల పంట పొలాలకు నీటి నీ అందిస్తున్నది మూడు గ్రామాల రైతులతో పాటు ప్రజాప్రతినిధులు కలిసి పరిశీలించారు. అనంతరం విషయాన్ని ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆయన అధికారుల ను కోతకు గురైన భాగాన్ని పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఊరుగొండ సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, ఎంపీటీసీ గండు రామకృష్ణ, దమ్మన్నపేట గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ రఘుపతి రెడ్డి, కూనాటి సునీల్ రెడ్డి వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

యాదవ సంక్షేమ యువజన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గుండెబోయిన మహేష్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

తెలంగాణ యాదవ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కత్తెర శ్రీనివాస్ యాదవ్ , రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులుగా గుండెబోయిన మహేష్ యాదవ్ , గ్రేటర్ హైదరాబాద్ యువజన విభాగం ఉపాధ్యక్షులుగా కన్నబోయిన లింగస్వామి , సనత్ నగర్ నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ యూత్ వింగ్ ప్రెసిడెంట్ గా బత్తుల వంశీ యాదవ్ లను నియమించి నియామక పత్రం అందించినట్లు రాష్ట్ర అధ్యక్షులు సాదం బాలరాజు యాదవ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీనవేణి మల్లేష్ యాదవ్ , రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు గంగుల మధు యాదవ్ తెలిపారు. తెలంగాణ యాదవ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా నియామక పత్రాలు తీసుకున్న వారు మాట్లాడుతూ యాదవ్ ల ఐక్యతకు ,యాదవుల సమస్యలపై నిరంతరం తమ శక్తి మేరకు పోరాడతమని అన్నారు. తెలంగాణ యాదవ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకత్వం ఏ పిలిపిచ్చిన తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని కుల అభివృద్ధిలో తమ వంతు పాత్ర ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాళ్ళలా నాగరాజ్ యాదవ్, బీనవేని శ్రీనివాస్ యాదవ్, జంగిలి శివ యాదవ్, గణేష్ యాదవ్, జంగా శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మరణంలోనూ వీడని పేగు బంధం..

లికన్నీటి పర్యంతమైన కాలనీ వాసులు..

నవతెలంగాణ కాజీపేట

గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ మడికొండ పరిధిలోని ఎస్సీ కాలనీలో హృదయ విషాదకర సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. తల్లీ కొడుకులు కొన్ని గంటల వ్యవధిలోనే మరణించారు.తల్లి ,కొడుకు మృతి చెందడంతో ఆ ప్రాంతంలో విషాదం అలముకుంది. తల్లి, కొడుకు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడన్న విషాద వార్త ఆ కుటుంబంతో పాటు ఎస్సీ కాలనీ వాసులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. గ్రామానికి చెందిన వసుకుల నాగరాజు 50 గత కొద్ది రోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించగ కొడుకు మరణ వార్త విన్న వసుకుల కొమురమ్మ 75 కొన్ని గంటల్లోనే మృతి చెందింది. దీంతో తల్లి కొడుకుల బంధం మరణంలోనూ వీడలేదు. అత్తమ్మ భర్తలను కోల్పోయిన వాసుకుల లక్ష్మికూతురు కృప లు కన్నీటి పర్యటనయ్యారు. తల్లి కొడుకుల ఒకటేసారి మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు అమ్ముతున్నాయి. విషయాన్ని తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ మృతదేహాలకు పూలమాలవేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.



సమాజంలో మానవులు ప్రేమతో ఉండాలి..

లిఘనంగా సేయింట్ పీటర్స్ లూథరన్ చర్చీ వార్షికోత్సవం

నవతెలంగాణ కాజీపేట

సమాజంలో మానవులు ప్రేమతో ఉండాలని బెంగళూర్ యునైటెడ్ తియోలాజికల్ కాలేజ్ యు.టి.సి ప్రొఫెసర్ బేతేల్ కృపా అన్నారు. కాజీపేట వెంకటాద్రినగర్లో గల సెయింట్ ఫీటర్స్ లూథరన్ చర్చీ 24వ వార్షికోత్సవం ఆధివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బేతాల కృపా మట్లాడుతూ ప్రతి ఒక్కరు మానవత ధృక్పధాన్ని పెంపొందించుకోవాలని. ఇతరుల పట్ల ప్రేమ దయతో ఉండాలన్నారు. ఆనంతరం అందరు కలిసి దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ప్రజలు శాంతియుతంగా ఉండాలని ప్రార్థించారు. సేయింట్ ఫీటర్స్ లూథరన్ చర్చి ఇంచార్జ్ రెవరెండ్ డాక్టర్ కె.ఫీటర్స్ అధ్యక్షతన జరిగిన ఈ వార్షికోత్సవంలో కాజీపేట సిఎస్ఐ చర్చీ నుంచి రెవరెండ్ డాక్టర్ విక్టర్ పాల్, చర్చీ కమిటి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పాల్గొన్నారు...

మాదిగ భవనం ఏర్పాటుకై భూమి కేటాయించాలి

నవతెలంగాణ- హనుమకొండ

జిల్లా కేంద్రంలో మాదిగల భవనం ఏర్పాటుకై భూమి కేటాయించాలని కోరుతూ టీఎస్ ఎంఆర్పిఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజేష్ కన్నా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి దశాబ్ద కాలంగా రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగదారుల సారధ్యంలో రాష్ట్రంలోని టిఆర్ఎస్ పార్టీకి మా సంఘం మద్దతిస్తున్నామని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలలో మాదిగలను ఏకం చేస్తూ పార్టీ బలోపేతం చేయుటకు మా వంతు కృషి చేస్తున్నామని కావున మాదిగల ఐక్యత కేంద్రంగా మా సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా సంఘ కార్యక్రమాలు కొనసాగించడానికి జిల్లా కేంద్రంగా జిల్లా కేంద్రంలో కనీసం 10 గుంటల భూమిని మాదిగ భవనంకు కేటాయించాలని ఆ దిశగా మీరు చొరవ తీసుకొని కేసీఆర్ ఒప్పించి అమలు జరిగే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.



ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ/హనుమకొండ

మీడియాను విద్యార్థి సంఘాలను ప్రభుత్వ స్కూల్స్ లోకి ,రావొద్దని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ దేవసేన ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలి ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా కార్యదర్శి భాషాబోయిన సంతోష్ డిమాండ్అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ విద్యార్థి సంఘాలను, మీడియాను ప్రభుత్వ పాఠశాలల పరిధిలోకి రావద్దు అని చెప్పడం నిజంగా సిగ్గుచేటని అన్నారు ఈ రోజున ప్రభుత్వ స్కూల్లో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు పడే ఇబ్బందులు అంతా ఇంతా కాదని ,సంక్షేమ హాస్టల్స్ లో కనీసం డైనింగ్ హాల్ సదుపాయం లేక వర్షంలోనే నిలబడి విద్యార్థులు భోజనం చేస్తున్న ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేదని అన్నారు. సరిపడే గదులు లేక, కొన్ని సబ్జెక్టులను బోధించే అధ్యాపకులు లేక, ఖాళీగా ఉన్న టీచర్ ఎం ఈ ఓ పోస్టులు డి ఈ ఓ పోస్టులు భర్తీ చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు వచ్చే ఎన్నికల్లో ఇది వారికి ఎదురుదెబ్బగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్ యాదవ్ జిల్లా సహాయ కార్యదర్శి కసర బోయిన రవితేజ,జిల్లా సమితి సభ్యులు రాజ్ కుమార్ ,పూర్ణచందర్, కే .కుమార్, భాను, తదితరులు పాల్గొన్నారు.



మార్పు కోసం మహాఉద్యమం

నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణ విద్యార్థి కదనభేరి చలో హైదరబాద్ విద్యార్థులరా! కదలిరండి. నీళ్ళు నిధులు నియామకాలకోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ పదేళ్ల కేసీఆర్ పాలనలో మోసపోయి గోసపడుతున్నది. అరకొర వసతులు ఆధ్వన స్థితిలో ప్రభుత్వ పాఠశాలలు ఆగమైపోతున్నవి.ఉద్యోగ నోటిఫికేషన్ లు రాక నిరుద్యోగులు నిరాశ నిస్పృహలతో గోస పడుతుంటే లికేజీలు ప్యాకేజీలతొ కేసీఆర్ కుటుంబం బోగాలు అనుభవిస్తున్నారు. తెలంగాణ విద్యారంగ పరిరక్షణకై అవినీతి రహిత తెలంగాణ నవనిర్మాణానికై కదం కదం కలిపి కదనభేరి మ్రోగిద్దాం. నయా నిజాం కేసీఆర్ నియాంత పాలనకు చరమగీతం పాడుదాం అని ఆదివారం సంబంధిత పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగుల సాయికుమార్ నగర కార్యదర్శి గోకుల కష్ణ , నస్పూరి సాయి కష్ణ ,సందీప్, పేట సాయి, రాహుల్ ,అన్వేష్, రవితేజ, సుశాంత్ పాల్గొన్నారు

షాప్ యజమానులకు, వాహనదారులకు సూచనలు

నవతెలంగాణ - కాటారం

కాటారం మండల కేంద్రంలోనీ దుకాణుల యజమానులకు, వాహనదారులకు ఎస్ఐ అభినవ్ పలు సూచనలు చేశారు. మెయిన్ రోడ్డు వివిధ వాహనాలను ఇష్ట రీతిన నిలిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణాల ముందు వాహనాలను క్రమ పద్ధతిలో నిలపాలని ఎస్ఐ అభినవ్ వాహనదారులను కోరారు.

పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్రములో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు,వరధలకు30 మందికి వరకు చనిపోయారని, ఒక్కొక్కరికి రూ. 25 లక్షల రూపాయల చొప్పున పరిహారం రాష్ట్ర ప్రభుత్వ వారి కుటుంబాలకు చెల్లించాలని బారత కమ్యూనిస్టు మార్కిష్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఇప్పటికే వరి నాట్లు వేసి సుమారు ఒక్కొక్క ఎకరానికి రూ.20 వేల రూపాయల పెట్టుబడి పెట్టీ నష్ట పోయారని,ఇసుక మేటలు పెట్టీ పొలాలు కొట్టుకోయినాయని,ఒక్కొక ఏకరానికి రూ.30 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ,వరదల్లో కొట్టుకొని పోయి మరణించిన పశువులకు గేదెలకు ఒక్కోక్క దానికి రూ.50 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలన్నారు.భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి గ్రామం లో ప్రతి కుటుంబానికి రూ.10 వేల రూపాయల ఇచ్చి అత్యవసరంగా ఆదుకోవాలన్నారు..వరదల్లో కొట్టుకొని పోయిన కార్లు,ట్రాక్టర్లు,బైకుల కు తగిన నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది.


పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి : మారి

నవతెలంగాణ - శాయంపేట

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అసోసియేట్ పి యు మేనేజర్ అక్కల రమేష్ అన్నారు. మండలంలోని తహరాపూర్, శాయంపేట గ్రామాలలో ఆదివారం ప్రజ్వల్ రైతు ఉత్పదల సంఘం, మారి స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి హెచ్ ఎం ప్రాజెక్టులో భాగంగా జీవవైవిధ్యంలో తరిగిపోతున్నటువంటి వనరులను పునరుద్ధరించాలని రైతులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సాగు అనుకూలంగా కొరకై అడవులు నరికి వేయడం వల్ల వాతావరణ ఉష్ణోగ్రత నేరుగా భూభాగంపై ఏర్పడడం వల్ల రాబోయే తరాలకు నేల సాగుకి అనుకూలంగా మారకుండా ఎడారిగా మారబోతుందని అన్నారు. దీని నివారణకు రైతులు తమ పంటక్షేత్రాలలో గేట్ల వెంబడి చెట్లను నాటుకోవాలని, వరదనీటికి నేల కోతకి గురైన ప్రాంతాలలో మొక్కలను నాటుకోవాలని సూచిస్తూ రైతులకు మొక్కలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నవయుగ సొసైటీ పాలకవర్గ సభ్యులు గాజే రాజేందర్, జంగిలి రవీందర్, క్షేత్ర సిబ్బంది రవి చందర్, భానుమతి, రాంబాబు, కల్పన, హిమబిందు, సునీల్, ప్రశాంత్, తిరుపతి, బీసీఐ రైతులు కుసుమ అశోక్, గంగుల రాజిరెడ్డి, బొంత మహేందర్, కుసూరు సతీష్ ,ఐలి శ్రీధర్ పాల్గొన్నారు.

చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్‌ను కలిసిన 57 వ డివిజన్ కాలనీవాసులు

నవతెలంగాణ ఎన్జీవోస్ కాలనీ



గత కొద్ది రోజులుగా కురిసిన అతి భారీ వర్షాల నేపథ్యంలో 57వ డివిజన్ కాలనీవాసులు భారీ వర్షాల నష్టం పై స్థానిక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ను ఆదివారం హనుమకొండలో కలిసి అశోక్ కాలనీ నాలాని వివరించారు. అంబేద్కర్ మోరిని 80ఫీట్ల రోడ్డు పరిధిలో మరొక మోరినీ నిర్మించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. కొన్ని సంవత్సరాల నుండి వర్షాకాలంలో వరద వచ్చినప్పుడు అంబేద్కర్ భవనం దగ్గరి రోడ్లన్నీ జలమయమై, మా కాలనీలోకి వరద నీరు వచ్చి ఎక్కడకు వెళ్ళలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. గత రాత్రి కూడా ఎడతెరిపి లేకుండా పడిన వానకు ఇళ్లలోకి వరద నీరు వచ్చి చాలా ఇబ్బందులు పడ్డాము అని తెలిపారు. వర్షం వచ్చినప్పుడల్లా వరద ఎప్పుడు వస్తుందోనని ప్రాణభయంతో బతుకుతున్నామన్నారు. వరద నీరు మా కాలనీలోకి రాకుండా అంబేద్కర్ భవనం ముందు నుండి 80 ఫీట్ల రోడ్డు మీదుగా ఇప్పుడున్న నాలకి ఓపిపి లోఫర్ లెవెల్‌గా ఇంకో నాలా ని అంబేద్కర్ భవన్ నుండి ప్రెసిడెన్సీ స్కూల్ వరకు నిర్మించాలన్నారు. చీఫ్ విప్ ని కలిసిన వారిలో గడ్డం నర్సయ్య, అందే గణేష్, పులిగిల్ల రమేష్, అడేపు భాస్కర్, దొడ్డిపటి రవి, పులి రంజిత్ తదితరు పాల్గొన్నారు.